## ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం



8లో...


# కరీంనగర్ వార్త



శనివారం 14, జనవరి 2023 | 16 పేజీలు




# సందడి చేయని సంక్రాంతి

**కనిపించని గంగిరెద్దుల విన్యాసాలు**
**వినిపించని హరిదాసుల కీర్తనలు**

2 లో..

*కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త*

మనకున్న పండుగలలో సంక్రాంతికి ఒక విశిష్టస్థానం ఉంది. గ్రామీణులు ఆనందంగా జరుపుకునే పెద్ద పండుగ. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, విచిత్రవేషాలలో కనిపించే బుడబుక్కలవారు దర్శనమిచ్చేవారు. కానీ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కాలక్రమేణా ఇవి కనుమరుగవుతుండటంతో పల్లెలలో సంక్రాంతి సందడి కనిపించడం లేదు. కుటుంబసభ్యులంతా ఒకచోట చేరి ఆనందంగా గడిపే పెద్ద పండుగ. కొత్త అల్లుళ్లు, కూతుళ్లు, కోడళ్లతో, మనుమలు, మనవరాళ్లతో సందడి సందడిగా, సరదాగా సాగే సంక్రాంతి పండుగ, వృత్తి రీత్యా సుదూర ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్న కుటుంబసభ్యులు కలవలేకపోవడంతో గృహాలలో సైతం సంక్రాంతి సందడి కరువైంది.





2 లో..

### ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు

# వాపస్ ఇవ్వరా?

- అక్టోబర్ 25 నుంచి నాలుగు వాయిదాలు దాటినవి
- పట్టించుకునే నాయకులెక్కడ? - అధికారులెక్కడ?
- 45శాతం చెల్లింపులకు తాత్పర్యమేనా?

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) జాబ్స్ మాఫియాలదే పైచేయ్యిగా తయారైంది. అమాయక నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలు ఉద్యోగం రాకపోవడంతో వసూలు చేసిన డబ్బులు తిరిగి వాపస్ చెల్లించడంలో తీవ్రంగా జాప్యం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు చెల్లించడానికి నాలుగు వాయిదాలు వేశారు. గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదీన బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులు వాపస్ చేయడానికి మొదటి సారి ఒక తేదీ సమయాన్ని ప్రకటించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కొంత మంది బాధితులకు డబ్బులు వాపస్ చేసినప్పటికీ ఒక స్పష్టమైన లెక్క ప్రకటించకపోవడం గమనార్హం.

### వీణవంకలో దళిత బంధు యూనిట్‌లను పరిశీలించిన

# ట్రైనీ కలెక్టర్



16లో...

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో మొదటి విడత దళిత బంధు ద్వారా మంజూరైనా దళిత బంధు దుకాణాలను పరిశీలించి దుకాణాల ద్వారా నెల సరి వస్తున్న ఆదాయాన్ని అడిగి తెలుసుకున్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి రూ.3.50 కోట్ల నిధులు మంజూరు

8వ పేజీలో...

## విపత్తుల నుంచి తప్పించుకోవడం, ప్రమాదాలను అరికట్టడంపై ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అవగాహన



8లో...

### కంటి వెలుగు కేంద్రాలను

# పరిశీలించిన కలెక్టర్

- కంటి వెలుగు నిర్వహణ, విజయవంతంపై అధికారులకు ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ, విజయవంతం చేయుటలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు.



2లో...

# సందడి చేయని సంక్రాంతి

**మొదటి పేజీ తరువాయి...**

కంప్యూటర్లు, టివిలు, సోషల్ మీడియా ప్రభావంతో సంక్రాంతి సెలవులు ప్రారంభమైనప్పటికీ విద్యార్థినీ, విద్యార్థులు, యువతీ యువకులు గాలి పటాలు ఎగురవేసే స్థితిలో లేరు.

**సంక్రాంతి విశిష్టత..:** ఈ సంక్రాంతి పర్వదినాలలో వచ్చే సంక్రాంతిని మకర సంక్రాంతి అంటారు. సం క్రాంతి అంటే సంక్రమణం, మనకు మొత్తం 12 రాశులున్నాయి. సూర్యుడు ఒక రాశినుండి మరో రాశిని మారడాన్ని సంక్రమణం అంటారు. మకరసంక్రమణం వరకు దక్షిణాయనం, దక్షిణానికి వెళ్లిన సూర్యుడు భూమధ్యరేఖనుదాటి ఉత్తరదిశకు రావడం ఉత్తరాయణం, మకరసంక్రమణంలో ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. సూర్యుడు ధనురాశిలోకి ప్రవేశించగానే సంక్రాంతి నెలగా చెపుతారు. అంతేగాకుండా నారాయణ జన్మనక్షత్రం శ్రవణం, ఆ నక్షత్రం మకరరాశికి చెందింది. ఆరాశిలోకి సూర్యుడు రావడం చేత మకర సంక్రాంతి మరింత విశేషమైంది. ఆనాటి నుండి మహిళలు ముత్యాల ముగ్గును ఇంటి ముందర వేసి అలంకరిస్తారు. మకరరాశిలోకి సూర్యడు ప్రవేశించే రోజైన మకరసంక్రాంతి వరకు ముగ్గులు, గొబ్బెమ్మలతో వాకిళ్లను శోభాయమానంగా ఉంచుతారు. శ్రీహరి భక్తురాళ్లయిన గోపికలంతా ఒకప్పుడు భూలోకవాసి అని,ప్రస్తుతం తమ హరిసేవ కారణంగా ఆదిత్య మండలంలో ఉన్నారని తెలియజేయడానికే నేలమీద చుక్క లని ఆ చుక్కలన్నింటిని కలిపి ముగ్గులను, ఆముగ్గు మధ్య సూర్యుడిని గుర్తించేలా మధ్య గుడిని కుంకుమతో నిం పుతారు. ఆ చుక్కలు నక్షత్రాలకు సంకేతం. ఆ ముగ్గులో బియ్యపుపిండి, నవధాన్యాలు, రేగులు ఉంచుతారు. త ద్వారా ధనరాశులతో తమ ముంగిళ్లు సదా సమృద్ధిగా ఉండాలని వాంఛిస్తారు. సంక్రాంతి మొదటిరోజు భోగిపేరిట, రెండవ రోజు నిండుపండుగ, మూడవరోజు కనుమ పండుగ చేసుకోవడం ఆనవాయితీ. భోగి పండుగకు సం బంధించి పురాణగాధ ఒకటి ఉంది. గోదాదేవి ధనుర్మాసంలో రోజు స్తోత్రం చదువుతూ ఉండేదని, ఆమె శ్రావ్య గానాన్ని రంగనాధుడు విని ముగ్ధుడై దేవాలయంనుండి ఆమె వద్దకు వచ్చి సకల భోగాలను ఆమెకు సమర్పించాడని,భోగాలను గ్రహించిన రోజు కాబట్టి భోగి అయిందని పురాణం చెపుతుంది. ఆరోజు భోగిమంటలు వేస్తారు. కొందరు చిన్నపిల్లలకు బోగిపండ్లు తలపై పోయడంతో పిల్లలకు సర్వశరీరం జ్ఞానమయమై ఉండుగాక అనే అర్థం వచ్చే దీవెన ఉంది. బొమ్మల కొలువు చేసి ఆనందిస్తారు. దీనిని పెద్దల పండుగ అనికూడా అంటారు. చనిపోయిన వారికిభక్తితో వారికి ఇష్టమైన ప్రసాదాలు, దుస్తులు పెట్టి పూజిస్తారు. కనుమరోజు పశువులను పూజిస్తారు. ధర్మస్వరూపమైన ఎద్దు మన ఇండ్ల ముందుకువచ్చి ధర్మాన్ని ఆచరించవలసిందని బోధించి వెళ్లింది కాబట్టి మనల్ని మనం రక్షించుకోవడానికి ధర్మాచరణ తప్పనిసరి. ఆర్ధిక పరిస్థితులు, మారుతున్న జీవనవిధానం, పండుగలు చేసుకునే తీరులో చాలామటుకు మార్పులు తెచ్చినా సంక్రాంతి కళ మాత్రం గ్రామీణుల్లో, పట్టణ వాసుల్లో కొద్దో గొప్పో ప్రస్ఫుటమవుతుంది.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు వాపస్ ఇవ్వరా?

**మొదటి పేజీ తరువాయి...**

అసలు ఎంత మంది నుంచి ఎంత డబ్బులు వసూలు చేశారనేది ప్రకటించాల్సిన అఖిల పక్షం ఆ ప్రకటన చేయకుండానే డబ్బులు లెక్క తేలక ముందే అఖిల పక్షం నుంచి కొన్ని రాజకీయ పార్టీలు వైదొలిగినట్లు ప్రకటించడం కూడా ఒక ప్రధాన అంశంగా చెప్పవచ్చు. ఒక దశలో బాధితులు లక్షల రూపాయలు బ్రోకర్లకు, దళారులకు ఇచ్చి మోసపోయిన కార్మికులు నిరాశ, నిస్పృహతో ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో ఒకరిద్దరు మృతి చెందారు. మరో ఇద్దరు కార్మికులు సచ్చిబతికారు. ఇంకా వారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మొదట దాదాపు 20 కోట్ల రూపాయలు 270 మంది నుంచి 78 మంది బాధితుల నుంచి వసూలు చేసినట్లు అఖిల పక్షం ధ్రువీకరించింది. ఒక ఆ మాటలకు నిలకడ లేని కారణంగా మరోసారి మొత్తం 12 కోట్ల రూపాయలు మాత్రమే వసూలు చేసినట్లు వైదొలిగాక మిగిలిన అఖిల పక్షం ధ్రువీకరణ చేసింది. ఆ ప్రకటన చూస్తుండగాన మరో ఎర్రజెండా పార్టీకి చెందిన నాయకుడు 12కోట్లు కాదు కనీసం 16 నుంచి 17 కోట్ల రూపాయలు చేతులు మారాయని సిపిఎం నాయకుడు వ్యాఖ్యానించి సంచలనం సృష్టించారు. అదంతా కాదు ఇప్పుడు కేవలం 6 కోట్ల రూపాయలు మాత్రమే పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అసలు ఇదంతా జరుగుతుండగానే బాధితుల పేర్లు జాబితా నుంచి మాయమవుతున్నట్లు మరికొందరు బాధితులు వాపోతున్నారు. దసరా పండుగ అన్నారు. ఆ తరువాత దీపావళి పండుగ , ప్రస్తుతం సంక్రాంతి పండుగ వచ్చింది. అయినా



ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య పరిష్కారం కాకపోవడం వెనుక అనేక ఆసక్తికరమైన కఠోర నిజాలు బయటకు వస్తున్నాయి. అయితే ఈనిజాలు బట్టబయలైతే పూర్తిగా కొంత మంది పరువు బజారున పడుతుందని ఈ విషయం గురించి అనేక విధాలుగా సమాలోచనలు చేస్తున్నట్లు అఖిల పక్షం నేత ఒకరు వార్తా విలేఖరితో రహస్యంగా అంటున్నారు. ఇప్పటికీ అయినా ఎంత మంది బాధితులకు వారి నుంచి ఎంత వసూలు చేసింది, వారికి తిరిగి ఇచ్చిన వివరాలు బయట పెట్టాలని ప్రజలు, పలువురు ప్రముఖులు కోరుతున్నారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల నిరాశతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భంలోఒక ప్రముఖ ప్రజాప్రతినిధి బాధితులు అసహనానికి గురి కాకూడదని ప్రతి పైసా నేను బాధ్యత వహిస్తానని ప్రకటించి ఇప్పుడు ఏమి న్యాయం ఎవరికి చేశారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అసలు ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యం ఉన్నదా... అధికారులు ఉన్నారా... ఉంటే ఏమి చేస్తున్నారు. బాధితులు ప్రజాస్వామ్యయుతంగా మౌన ప్రదర్శన చేయకుండా అడ్డుపడి పోలీసు అధికారులు చేసిన ఒప్పందం ప్రకారం వాయిదా ప్రకారం డబ్బులు చెల్లించడంలో ఎందుకు విఫలం అయ్యారు... అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, నాయకులు కలిగించుకొని బాధితుల సమస్య పరిష్కారం చేయాలని పలువురు ప్రముఖులు కోరుతున్నారు.

RFCL

# కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి...**



శుక్రవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంతో బాటు చిన్న ముల్కనూర్‌లో గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, కేంద్రాల్లోని సౌకర్యాల ఏర్పాట్లను కూడా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని, కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా: ధర్మానాయక్, తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఎంపీఓ శ్రవణ్‌కుమార్, సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మన్, ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్‌ఎంలు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్‌ను అవిష్కరించిన మంత్రి



**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ :**
వార్తనూతన క్యాలెండర్‌ను రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాలను నిర్భంగా రాయడంలో వార్త ముందు వరుసలో ఉందని తాను వార్తలో వచ్చే వార్తలను చూస్తానని ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చివాటి పరిస్కారం కోసం తన వంతుగా తన పాత్రను పోషించాలని కోరారు.ప్రజలు అదరించే విదంగా వార్తలు ఉండాలని అప్పుడే ప్రజాదరణ లబిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరోచీప్ మద్దినేని గుట్టయ్య,మహబూబాబద్ అర్‌సి ఇన్‌చార్జ్ అకుల రమేష్ వివిద దినపత్రికల న్యూస్‌చానల్స్ రిపోర్టలు ఉన్నారు.

# కంటివెలుగు నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఈనెల 18నుంచి ప్రారంభం కాబోయే కంటివెలుగు క్యాంపుల నిర్వహణ ప్రత్యేక అధికారులు, మెడికల్ ఆఫీసర్, సంబంధిత సిబ్బందితో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయనతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కంటివెలుగు రెండవ దశ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని ఎలాంటి డివియేషన్ లేకుండా కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక బృందం సభ్యులు ఆహ్వానాలు, ప్రజలను సమీకరించి క్యాంపును విజయవంతం చేయుటకు సిద్ధంగా సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 26క్యాంపులు ఏర్పాటు చేశామని ఆ క్యాంపుల ద్వారా ఏఆర్ మిషన్స్, పరికరాలు అన్ని సంబంధిత క్యాంపులకు చేరాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎట్టిపరిస్థితుల్లో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్యాంపుల వారిగా నియమించిన ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులో నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీపీవో వసంత, డీఈవో కె.రాము, సీపీవో ఇస్మాయిల్, కంటివెలుగు నోడల్ అధికారి డాక్టర్ కె.భాస్కర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు తస్మాత్ జాగ్రత్త


**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**

మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గోదావరిఖని టూటౌన్ పరిధిలో సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని సిఐ సూరం వేణుగోపాల్ ఒక ప్రకటనలో సూచించారు. సొంత ఊర్లకు వెళ్లే క్రమంలో స్థానికంగా వారు నివసిస్తున్న ఇండ్లలో ఎలాంటి విలువైన వస్తువులు ఉంచకూడదని చెప్పారు. బంగారం, నగదు లాంటివి బ్యాంక్ లాకర్లలో భద్రత పరుచుకోవాలని చెప్పారు. ఊర్లకు వెళ్లాలనుకునే వారు పక్కన ఉండే నమ్మదగిన వారికి గానీ, పోలీసులకు గానీ సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందిస్తే ఊర్లకు వెళ్లిన ఇండ్ల పరిధిలో నైట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అంతేగాకుండా ఊర్లకు వెళ్లే వారు ఇంటికి చిన్న సైజు తాళాలు కాకుండా పెద్ద సైజు



తాళాలు వేసుకోవాలని సూచి ంచారు. తాళం వేసినట్లు కనిపించ కుండా ఉండేందుకు వాటిని పరదాలతో కవర్ చేయా లని సూచించారు. పండుగ నేపథ్యంలో దొంగలు ముందుగా రెక్కి నిర్వహించే అవకాశం ఉన్నందున, ఎవరైనా కాలనీల్లో అనుమా నాస్పదంగా సంచరిస్తే వెంటనే 100కి గానీ, తన నెంబర్ 8712656520కి గానీ సమాచారం అందించాలని సూచించారు.



# నేరాలు-దారుణాలు

## సింగరేణి ఉద్యోగి మృతి

రామగిరి, జనవరి13, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఓసిపి2లో క్లర్క్‌గా విధులు నిర్వహించే కురేష్ కాంతయ్య (60)అనే ఉద్యోగి మరణించాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఓసిపి2లో క్లర్క్‌గా విధులను కురేష్ కాంతయ్య నిర్వహిస్తున్నాడు. కాగా ఈయన రోజువారిగా గురువారం ఉదయం షిఫ్ట్ విధులు ముగించుకొని సెంటినరీకాలనీలోని క్వార్టర్‌కు చేరుకున్నాడు. అయితే ఈయనకు భార్య, కొడుకు, కూతరు ఉండగా కూతురికి పెళ్లైంది. భార్య కొడుకుతో పాటు హైదరాబాద్‌లో ఉంటుంది. కాగా ఈయన ఒక్కడే ఇక్కడ క్వార్టర్లో ఉంటున్నాడు. గురువారం రాత్రి నిద్రించిన ఆయన శుక్రవారం తెల్లవారుజామున లేవలేదని తెలిసింది. దీంతో పాటు ఎవరు పోన్‌చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో పాటు క్వార్టర్ లోపల గడియ పెట్టి ఉండని గ్రహించిన స్థానికులు అనుమానం వచ్చి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో హైదరాబాద్‌లో ఉంటున్న నుంచి కూతురితో పాటు అల్లుడు, స్థానిక పోలీసులు వచ్చి కిటికిలోంచి చూసేసరికి పడుకొని ఉండటంతో పాటు పిలిస్తే ఎంత పిలిచిన పలుకలేదు. దీంతో గడియ పగుటకొట్టి లోనికి వెళ్ళి చేసేసరికి చనిపోయి ఉన్నాడని నిర్ధారించారు.

## వర్షం నీటి సంరక్షణపై విద్యార్థుల ప్రతిజ్ఞ

మల్యాల ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని శ్రీసాయి విద్యాలయానికి చెందిన ఆరవ తరగతికి చెందిన విద్యార్థులు సహజ సిద్ధంగా కురిసే వర్షపు నీటిని కాపాడుకొని వాటి ద్వారా మొక్కలను పెంచి భూమిని కాపాడుకునే అంశంపై సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగురంగులతో సువ్ వాటర్ సేవ్ ట్రీస్ ఎర్త్ అనే నినాదంతో వేసిన చిత్రంతో ప్రతిజ్ఞ నిర్వహించారు. అంతే కాకుండా పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో శివకృష్ణ ప్రథమ బహుమతి, బొట్ల గాయత్రి ప్రత్యేక బహుమతిని గెలుచుకున్నారు, ఆయా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు, కార్యక్రమంలో సాయి శ్రీశ్రీనివాస విద్యాలయం కరస్పాండెంట్ విశ్వనాల దయానంద్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నరికివేతకు గురవుతున్న నీడనిచ్చే చెట్లు..! రక్షించరూ...?

మల్యాల ప్రభాత వార్త:



చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదం ఎంతవరకు అమలవుతుందో ఈ చెట్టు గతిని చూస్తే ఇట్టే అర్థమవుతుంది, మల్యాల మండల కేంద్ర నడిబొడ్డులో గల ఒగ్రెగడ్డ బ్రిడ్జి పక్కనే గల టేకు, బాదం చెట్ల బాధలు అన్నీ ఇన్నీ కావు, ఈ చెట్లు ఆకులతో ఇగురుస్తూ దారి వెంట వెళ్ళే వారికి చూడ ముచ్చటగా వేసవిలోనీడను కల్పించే విధంగా ఉండగా... వీటిని మాత్రం ఎదగకుండా ఈ మధ్య ఎప్పటికప్పుడు చెట్టు కొమ్మలు, ఆకులు నరికివేతకు గురికావడం స్థానికులు విమర్శిస్తున్నారు, దీనివల్ల అందవికారంగా ఈ చెట్ల మొదళ్ళు దర్శనమిస్తున్నాయి, మానవులకు ఎంతో దోహదపడే ఈ చెట్లను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## గోపాల్‌రావుపేటలో వీది దీపాల ఏర్పాటు

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోపాల్ రావుపేట అంబేద్కర్ విగ్రహం నుండి బతుకమ్మ ఘాట్ వరకు కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ పోల్స్‌కు శుక్రవారం పంచాయితీ సిబ్బంది వీధి దీపాలు అమర్చారు. గ్రామ ప్రజల సౌకర్యం కోసం గ్రామ పంచాయితీ నిధులు ఐదు లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ కర్ర సత్యప్రసన్న, వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో రెండు లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్ కొరకు పోల్స్ ను ఏర్పాటు చేశామని గ్రామంలో అత్యవసరమున్న ప్రతి చోట వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## రామగుండం టికెట్‌ను ఆశీస్తున్నా, అవకాశం వస్తే ఆశీర్వదించండి

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం తన సాయశక్తులా కృషి చేస్తున్నానని, వచ్చే ఎన్నికల్లో రామగుండం టిక్కెట్‌ను తాను ఆశిస్తున్నానని, ఒక వేళ అవకాశం వస్తే నియోజక వర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ కోరారు. సిఎం కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గోదావరిఖని రైస్ మిల్ హమాలీ సంఘం గౌరవ అధ్యక్షులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం గౌతమీనగర్‌లోని రైస్ మిల్ హమాలీ సంఘం కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను కౌన్సెలర్‌గా పని చేసి కేవలం డివిజన్ ప్రజల కోసమే కాకుండా, రామగుండం నియోజక వర్గ ప్రజల కోసం సైతం పని చేస్తానని అన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలు, వారి అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తనకు ఎంతో అవగాహన ఉందని, తనకు రాజకీయంగా కూడా ఎంతో అనుభవం ఉందని, అది ఇక్కడి ప్రజలు కూడా తెలుసునని అన్నారు. ఈ ప్రాంతానికి నిధులు తెప్పించే సత్తా కూడా తన వద్ద ఉందని అన్నారు. తనకు అవకాశం కల్పిస్తే రామగుండం నియోజక వర్గ అభివృద్ధి, ఇక్కడ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం పని చేస్తానని అన్నారు. అన్ని అర్హతలు ఉన్న తనకు అవకాశం ఇస్తే ఇక్కడి ప్రజలు తనను మీ కుటుంబ సభ్యునిలో ఒకరిగా ఆదరించాలని, ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క లక్ష్మణ్, ఒత్తుల ఓదెలు, మొగిలి, ఓదెలు, ఎండి.హాకీం, పోషం, మాదాసు కొమురయ్య, పెంచాల కనకయ్య, బండ రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు చిప్పకుర్తి తిరుపతి, వెంకన్న తదితరులున్నారు.

## అన్నదాతకు ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసిఆర్

**మూడుగంటలున్న రైతుకు రైతుభీమా వర్తింపు**

**చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

ప్రభాతవార్త,గంగాధర.



తెలంగాణా రాష్ట్రంలో అన్నదాతకు ఆపద్బాందవుడుగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదుకుంటున్నారని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో శుక్రవారం గుండారపు కనుకయ్య రైతు ఇటీవల అనారోగ్యంతో మరణించడం వల్ల మృతుని కుటుంబానికి రైతుభీమా చెక్కును అందించి మాట్లాడారు. రైతుకు మూడుగుంటల భూమి ఉన్నా రైతుభీమా వర్తించడం వల్ల రైతుకుటుంబానికి భరోసా నిచ్చిందని అన్నారు.తెలంగాణా రాష్ట్రం వచ్చాకా రైతు కుటుంబాలకు వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు. ఈకార్యక్రమంలో కురిక్యాల సర్పంచ్ మేచినేని నవీన్‌రావు,జెడ్‌పిటిసి సభ్యులు కొండగట్టు దేవాలయం ఆలయకమిటి డైరెక్టర్ పుల్కం అనురాధ నర్సయ్య,కురిక్యాల సింగిల్‌విండో చైర్మన్ తిర్మల్‌రావు,మండలపరిషత్ ఉపాధ్యాక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా కేసు నమోదు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ మండలం మల్లారం మూలవాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రెవెన్యూ, మైనింగ్ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- మండల ప్రత్యేకాధికారి రవూఫ్ ఖాన్**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.




అంధత్వ నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలో వంద రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రత్యేకాధికారి రవూఫ్ ఖాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమ సమీక్షలో ఆయన మాట్లాడారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 18 నుంచి వంద రోజుల పాటు ప్రతి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, ఎంపిడిఓ విజయ్ కుమార్, వైద్యులు సాహితి, స్వాతి, ఎంపీవో ఆరీఫ్ హుస్సేన్, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బొల్లపల్లి శంకర్ గౌడ్, నీలం సరిత, తాటికొండ శంకర్, ఎంపిటిసి శంకరయ్య, గ్రామ కార్యదర్శులున్నారు.

# ఈ నెల 18 నుంచి ముత్తారం మండలంలో కంటి వెలుగు

**- షెడ్యూల్ వెల్లడించిన మండల వైద్యాధికారి ఆర్.అమరేందర్**



ముత్తారం, ప్రభాతవార్త.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18 నుంచి ముత్తారం మండలంలో ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి ఆర్.అమరేందర్ తెలిపారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ షెడ్యూల్‌ను ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో వివరించారు. వంద రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం చేపడుతామని తెలిపారు. ఈ నెల 18న ఒడేడు నుంచి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. ఒడేడులో ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 01 వరకు కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా ముత్తారంలో ఫిబ్రవరి 2 నుంచి 22 వరకు, పారుపల్లిలో ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు, అడవీ శ్రీరాంపూర్‌లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 17 వరకు, కేశనపల్లిలో మార్చి 20 నుంచి 31 వరకు, హరిపురంలో ఏప్రిల్ 03 నుంచి 04 వరకు, పోతారంలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు, మైదంబండలో ఏప్రిల్ 12 నుంచి 26 వరకు, మచ్చుపేటలో ఏప్రిల్ 27 నుంచి మే 3 వరకు, లక్కారంలో మే 04 నుంచి 12 వరకు, దరియాపూర్‌లో మే 15 నుంచి 16 వరకు, ఖమ్మంపల్లిలో మే 17 నుంచి జూన్ 01 వరకు, సీతంపేటలో జూన్ 02 నుంచి 5 వరకు, ఇప్పల్లపల్లిలో జూన్ 06 నుంచి 08 వరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన వివరించారు. కంటి సమస్యలతో బాధ పడుతున్న ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ఆర్.అమరేందర్ సూచించారు.

## అంగరంగవైభవంగా శ్రీగోదా రంగనాథస్వామి వారి కళ్యాణం

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ముక్కోటి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీగోదా రంగనాథస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కళ్యానాన్ని కన్నులారా చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణాంతరం భక్తులు స్వామివారి ఆశీర్వచనం తీసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కళ్యానాన్ని చూడడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ అన్ని ఏర్పాట్లను చేశారు.

## 18 ఎలిగేడులో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త :

గ్రామాల్లో కంటి వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రభుత్వం రెండో విడత అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో తమ కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని ఎలిగేడు వైద్యాధికారి నిస్సి క్రిస్టినా తెలిపారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన అనంతరం ఎలిగేడులో ప్రారంభమవుతుందన్నారు. ఫిబ్రవరి 08న నారాయణపల్లి, 14 న లాలపల్లి, 23 న సూల్తాన్‌పూర్, మార్చ్ 15న బుర్హాన్‌మియ్యాపేట, 21న శివపల్లి, 31న నర్సాపూర్, ఏఫ్రిల్ 12న ర్యాకల్‌దేవ్‌పల్లి, 18న రాములపల్లి, 25న లోకపేట ,28న, 31మే, 11న ధూళికట్ట గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన గడ్డం నాగరాజు

మానకొండూర్,ప్రభాతవార్త :



మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఇటీవల అంబాటి మహేష్ మృతి చెందారు. శుక్రవారం బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం నాగరాజు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోంగోని శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉపాధ్యక్షుడు కత్తి రాకేష్, అభిలాష్, పొలం త్యాగరాజు, గోపు తిరుపతిరెడ్డి, కొమల్ల తిరుపతి, హుస్సేన్ అంబాటి అంజి, అంబాటి స్వామి, అంబాటి లక్ష్మణ్, పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఎఫ్ఎంసీ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో అధికసంఖ్యలో యువతులు పాల్గొన్నారు. వారి వేసిన ముగ్గులు చూపరులను అకట్టుకున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కంపెనీ యాజమాన్యం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల రేఖ, ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అభిలాష్, ఎప్ఎంసీ మేనేజర్ ఉదయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు మందాల శ్రీనివాస్, పోకల సంతోష్, ధర్మపురి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నా పట్టా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి చంపుతానని బెదిరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులో గల 7.19 ఎకరాల వ్యవసాయ భూమిలోకి హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మ్యాక రాజయ్య, మ్యాక శ్రీనివాస్‌లు అక్రమంగా ప్రవేశించి చంపుతానని బెదిరించిన వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితుడు భూ యాజమాని అనిరెడ్డి ప్రకాష్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశాడు. మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మ్యాక రమేష్ అనే వ్యక్తి గత కొంత కాలంగా నాదేనని వివాదానికి దిగడంతో పట్టా యాజమాన్యం హక్కు కల్గిన నేను ఇటీవల కోర్టును అశ్రయించగా నాకు ఇంజక్షన్ అనుమతిని ఇచ్చింది. దీంతో అట్టి భూమిని నా మామ పింగిళి రాజిరెడ్డి భూమి సాగు చేస్తుండగా గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, పోలీసుల అధికారులతో అండతో మ్యాక రమేష్, తండ్రి రాజయ్య, అన్న శ్రీనివాస్‌లు అడ్డుకుని చంపుతానని బెదిరించినందున నాకు రక్షణ కల్పించి వారిపై చట్ట రీత్యా తీసుకోవాలని కోరారు.

## వంజరి సంఘం అధ్యక్షులుగా ఆంజనేయులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ వంజరి సంఘం ఎన్నికలు ఇటీవలే ఏకగ్రీవ మయ్యాయి. పట్టణ వంజరి సంఘం అధ్యక్షులుగా నవ్వోతు ఆంజనేయులు, ఉపాధ్యా క్షులుగా బానుక రాజేషం, కార్య దర్శులుగా కడెంగు శంకర్, కోశాధికారిగా నవ్వోతు రాజేంధర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కొండేటి గంగాధర్, కావేటి శ్రీనివాస్, కొండేటి లక్ష్మినారాయణ, దాత్రిక ధర్మేంధర్‌లు తెలిపారు.

కోరుట్ల వార్త

## సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**-జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ నాల్యకొండ అరుణ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని సింగిల్ విండో కార్యాలయానికి ప్రహారీ గోడ నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడంతో పాటు, దానికి అనుసంధనంగా ఉన్న రంగాలకు కూడా అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా రైతుల పంటల సాగుకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్‌తో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. జడ్పీ నిధులు రూ.5 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మరిన్ని నిధులు మంజూరు చేస్తామన్నారు. అంతకు ముందు సింగిల్ విండో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యమునా, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్‌లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, వైస్ చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, వేములవాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, డైరెక్టర్‌లు నాగిరెడ్డి, శ్రీనివాస్, రాములు, సిబ్బంది ఉన్నారు.

## దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- ఎస్ఐ రమేష్**

చందుర్తి, ప్రభాతవార్త :




సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి తాళం వేసి సొంత ఊర్లకు వెళ్తే దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని చందుర్తి ఎస్ఐ రమేష్ అన్నారు. ఇంటికి తాళం వేసి ఉంటే ఇంటి దగ్గర నమ్మకంగా ఉన్నవారికి గాని, పోలీస్ స్టేషన్‌లో గానీ చెప్పినట్లయితే ఆ గ్రామంలో రాత్రివేళ పెట్రోలింగ్ చేయడం జరుగు తుందన్నారు. ఇంట్లో ఎలాంటి నగదు, విలువైన బంగారు ఆభరణాలు, విలువైన ఏ వస్తువులు కూడా ఇంట్లో ఉంచుకోకూడదన్నారు. విలువైన వస్తువులను మీ వెంట అయినా తీసుకెళ్లాలి లేదా బ్యాంక్ లాకర్లో అయినా పెట్టుకోవాలన్నారు. ఇంటికి వేసే తాళాలు చిన్న సైజ్ కాకుండా పెద్ద సైజ్ ఉండే తాళాలను వేసుకోవాలన్నారు. ఇంటికి వేసిన తాళం కనపడకుండా డోర్ పరదాలు అడ్డు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంటికి తాళం వేసి వెళ్లినట్లయితే ఖచ్చితంగా ఇంటి బయట లోపల ఒక లైట్ ఆన్‌లో వేసి ఉంచాలన్నారు. ఇంటి మెయిన్ గేట్‌కి బయటవైపు తాళం కనబడే విధంగా వేయరాదన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు కాలనీల్లో చీరలు, ఉల్లిగడ్డలు, ఇనుప సామాన్లు, వివిధ రకాల వస్తువులు అమ్మడానికి గానీ కొనడానికి గానీ వచ్చే వారిని గమనించి పోలీసులకు వారి సమాచారం ఇవ్వాలన్నారు.

# జగిత్యాల వార్త

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి

### సంఘటితంగా ఉంటేనే హిందూ సమాజం బలోపేతం ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ పాక మురళి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని,హిందువులు సంఘటితంగా ఉంటేనే సమాజం బలోపేతం అవుతుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ పాక మురళి అన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జగిత్యాల నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి ఉత్సవం నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ నగర సంఘ



చాలక్ జిడిగె పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాక మురళి,ముఖ్య అతిథిగా విశ్వ బ్రాహ్మణ సంఘం జగిత్యాల జిల్లా కార్యదర్శి సంకోజి వెంకటరమణా చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన వక్త పాక మురళి సంక్రాంతి ఉత్సవ విశిష్టతను వివరించారు. సమాజం సంఘటితంగా ఉంటేనే హిందూ సమాజం బలంగా నిలబడగలుగుతుం దన్నారు. భార తీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు హైందవ సమాజం మరింతగా జాగృతం కావాలని అన్నారు.రైతులు పాటిపంటలను పూజిస్తూ,కొత్త క్రాంతి కోసం ముందుకు సాగే సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు.

## వాస్తవమ్మురా చిన్నన్న పుస్తక వితరణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన గ్రంథాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్టు ఉపాధ్యాయుడు రచించిన "వాస్తవమ్మురా చిన్నన్న" కవితా సంపుటి పుస్తక వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్‌కు పుస్తకాన్ని వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి కవితలు సందేశాత్మకంగా ఉన్నాయంటూ పుస్తకం యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా పాఠకుల ఉపయోగార్థం చిన్నన్న పది కవితల పుస్తకాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బాబా,గడప చంద్రశేఖర్,రంజిత్,సిద్దార్థ,గ్రంథాలయ బాధ్యులు,విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట్‌కి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త



సిరికొండ శంకర్ గుండె పోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అండగా ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వార్డుకి చెందిన అనుగంటి త్రివేణికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1 లక్ష విలువగల చెక్కును లబ్దిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే.10వ వార్డుకి చెందిన పెద్ది ధర్మయ్య,పోచంపల్లి మల్లేషం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామానికి చెందిన గోనేకాపు రైతు సంఘం అధ్యక్షులు తుర్క సతీష్‌రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,సర్పంచ్ సత్తమ్మగంగారాం,గ్రామ శాఖ రాజిరెడ్డి,నాయకులు కమలాకర్‌రావు,తిరుపతి,వెంకటేష్,భాస్కరరావు,భీమారావు,రాజయ్య,శ్రీనివాస్ రెడ్డి,చిరంజీవి,నర్సయ్య,రమేష్,మహేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్టలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రజలు సంస్కృతి సంప్రదాయాలను ఎక్కువ పాటిస్తారని ధూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ అన్నారు. శుక్రవారం కంటి వెలుగు గ్రామసభ నిర్వహించారు.అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన ఇరుగురాళ్ల సౌజన్య, ద్వితీయ బహుమతి భూసారపు ప్రభావతి,బూసారపు రేణుక,భోగి మల్లేశ్వరిలకు బహుమతులతో పాటు నగదును సర్పంచి కావేరి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపీఓ అనిల్‌రెడ్డి,ఉపసర్పంచ్ మధుసూధన్‌రావు,వైద్యసిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా రంగనాయకుల దేవి కళ్యాణం

### భక్తి శ్రద్ధలతో సామూహిక విష్ణు సహస్రనామా పారాయణం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



ధనుర్మాసాన్ని ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యాణాన్ని వేద బ్రహ్మోనోత్తములు వైభవంగా జరిపించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయంలో ఉదయం మహిళలచే సామూహిక శ్రీవిష్ణు సహస్ర నామం పారాయణం భక్తి శ్రద్దలతో గావించారు.సుహాసినిలచే సామూహిక కుంకుమా ర్చనలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు,సత్సంగ్ సభ్యులు భజనలు అహుతులను అలరించాయి.కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్‌పాండే,నంబి నరసింహ చార్యులు,విష్ణు వర్ధనాచార్యులు,చిలుక ముక్కు సృజనాచార్యులు, వేణుమాధవాచార్యులు,కృష్ణచార్యులు,ఆధ్యాత్మిక వేత్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థులతో భోగి సంబరాల్లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలలో మొదటి విద్య సంవత్సరం వైద్య విద్యార్థులతో శుక్రవారం కలిసి భోగి సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపల్ డేవిడ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండల సోమనపల్లి గ్రామానికి పలు అభివృద్ధి పనులు సిసి రోడ్డు,డ్రైనేజిలు,కబరస్తాన్,ఎల్లమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం అరుణఅంజన్న,ఉపసర్పంచ్ గంగాధర్,శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ చైర్మన్‌ను కలిసిన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



సివిల్ సప్లయ్ చైర్మన్ సర్దార్ రవీంధర్ సింగ్‌ను కలిసి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినా తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీమంత్రి గొడిసెల రాజేశం గౌడ్.

## వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ధర్మపురి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవాలయంలో శేషప్ప కళావేదికపై శుక్రవారం అర్చకులు వేద పండితులు గోదారంగనాథుల కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శేషప్ప కళావేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఆసీనులను చేసి పూలమాలలతో అలంకరించారు. మొదటగా పుణ్యాహవచనం, పురుషసూక్తం, లక్ష్మీసూక్తంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ది కమిటీ సభ్యులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే పీడీ యాక్టు నమోదు చేస్తాం

### - జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*




సంక్రాంతికి పురస్కరించుకొని గ్రామాల్లో పరిసర ప్రాంతాల్లో కోడిపందాల ఆటలు నిర్వహిస్తే పీడీ యాక్ట్ నమోదుచేస్తామని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కోడిపందాలు ఆటలపై ప్రభుత్వ నిషేదం విధించిందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి కోడిపందాల ఆటలు నిర్వహిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందాల ఆటల్లో నష్టపోయి ఎందరో ఆత్మహత్య చేసుకోవడం వల్ల వాళ్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, పచ్చని సంసారాల్లో చిచ్చుపెట్టే కోడిపందాల ఆటలను ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మండలంలో పోలీస్ నిగా పెట్టామని పోలీస్ పెట్రోలింగ్ వాహనాల తనిఖీలు పోలీస్ పహారా ఏర్పాటు చేశామన్నారు.

మెటుపల్లి వార్త

# సంరక్షణ చట్టంలో సవరణలు

### తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

వయోవృద్దులకు భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిదండ్రులు,వయోధికుల పోషణ సంక్షేమ చట్టం-2007 నియమావళి 2011లో పలు కీలక సవరణలు చేసిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వివరించారు.

సవరణలోని కీలక అంశాలు...

1.వృద్దులను పట్టించుకోకుంటే ఆస్తులు వాపస్ అంశాన్ని కలెక్టర్‌కు బదలాయించారు. 2.గతంలో ఆర్డీవో ఈ ఫిర్యాధులు స్వీకరించేవారు. 3.ఆర్డీవో వద్ద కేవలం మెయింటేనెన్స్ ఫిర్యాధులు మాత్రమే స్వీకరిస్తారు. 4.ఆస్తుల బదలాయింపు ఫిర్యాధులపై కలెక్టర్ 15 రోజుల్లో స్పందించాలి. 5.నిజానిజాల నిర్ధారణకు సదరు ఫిర్యాదును ఆర్డీవోకు పంపించాలి. 6.కలెక్టర్ ఉత్తర్వులు అందిన వెంటనే ఆర్డీవో క్షేత్ర స్థాయిలో పరిశీలించి 60 రోజుల్లోనే ఆర్డీవో తన నివేదికను కలెక్టర్‌కు అందజేయాలి. 7.జీవన భృతిని పెంచాలని కోరుతూ తల్లిదండ్రులు,వృద్దులు తిరిగి ఆర్డీవోను ఆశ్రయించవచ్చు. 8.గిఫ్ట్ డీడ్ ఆస్తులతో పాటు రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులను కూడా తల్లిదండ్రులు వెనక్కి తీసుకునేలా చట్టాన్ని ప్రభుత్వం సవరించింది. సిటీజన్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులను తీసుకునేలా ప్రభుత్వం సవరించింది. పోర్టల్ లోనే ధరఖాస్తు ఫారాలు, నిబంధనలు, ఇతర మార్గదర్శకాలను పొందు పరుస్తున్నది.వృద్ధులు భద్రత,సంక్షేమం,హక్కులు పరిరక్షణకు ప్రభుత్వం చట్టంలో సవరించిన కీలక అంశాలను వయోధికుల తల్లిదండ్రుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ వివరించారు.



## వేబ్రిడ్జీ నిలిపివేయాలని గ్రామ పంచాయతీ నోటీసులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లోని ఖమ్మం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్అండ్‌బి రహదారిని ఆనుకొని నిర్మించి, నిర్వహిస్తున్న వేబ్రిడ్జీ నిర్వహకులకు గ్రామ పంచాయతీ శుక్రవారం నోటీసులు జారీ చేసింది. అనుమతులు లేకుండా వేబ్రిడ్జీ నిర్మాణం చేపట్టారని, నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్, ఎంపిడిఓ, ఆర్డీఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో అనుమతులు లేకుండా నిర్మించిన వేబ్రిడ్జీని నిలిపివేయాలని ముందుగా పంచాయతీ పాలకవర్గం తీర్మాణించింది. అనంతరం గ్రామ పంచాయతీ సెక్రటరీ బుద్ధార్థి నరేష్ వేబ్రిడ్జీ నిర్వహకులకు నోటీసులను అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించి, నిర్వహిస్తున్న వేబ్రిడ్జీ నిర్వహణను వెంటనే నిలిపివేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు అందజేసిన అనంతరం, వేబ్రిడ్జీ కంప్యూటర్ రూంకు తాళం వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సముద్రాల రమేష్‌తోపాటు ఉప సర్పంచ్ జన్నె శ్రీకాంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ ఆశయాలకై ఉద్యమించాలి

### -టిఎవైఎస్ మండలాధ్యక్షుడిగా పెద్దిరెడ్డి లక్ష్మన్ నియమకం

### -జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి, అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ భావజాల వ్యాప్తికై దళిత బహుజన సంఘాల హక్కులకై నిరంతరం ఉద్యమిస్తానని వారి అభివృదే ధ లక్ష్యంగా సంఘం పని చేస్తుందని తెలిపారు. కాగా మల్లాపూర్ మండల నూతన అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పెద్దిరెడ్డి లక్ష్మన్, ప్రదాన కార్యదర్శిగా మగ్గిడి జగన్(కుస్తాపూర్), ఉపాధ్యక్షుడిగా సుద్దాల నాగరాజు(ముత్యంపేట)లతో పాటు కార్యవర్గ సభ్యులను నియమించినట్లు తెలిపారు. నూతన కమిటి యువతను చైతన్య పరుస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎవైఎస్ జిల్లా అధ్యక్షుడు కొంగ పవన్ మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మ్యాకల శివ, మండల ప్రధాన కార్యదర్శి పెంబి మహేంధర్, నాయకులు దీపక్, రాజేష్, శ్రీనివాస్, నర్స య్య, నరేష్, రాజేశ్వర్, శ్రీనివాస్, నవీన్, నవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు చికిత్సపై అవగాహన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో సర్పంచ్ ఆకుల రాజగంగు గ్రామ పంచాయితీ వద్ద నిర్వహించిన సమావేశంలో కంటి వెలుగు చికిత్స పై పంచాయితీ కార్యదర్శి ఆరోగ్య కార్యకర్తల ద్వారా కంటి వెలుగు చికిత్స పై శుక్రవారం అవగాహన కల్పించారు. గ్రామంలో ఈనెల 30నుండి ఫిబ్రవరి 6వరకు కంటి వెలుగు చికిత్స కార్యక్రమం గ్రామ పంచాయితీ వద్ద నిర్వహించబడుతుందని గ్రామస్థుల్లో కంటి సమస్యలు ఉన్నవారు చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హేమలత, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల నూతన కమిటీ నియామకం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కార్యవర్గం ఎన్నిక శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. జాతీయ ఉపాధ్యక్షులుమామిడి బాపయ్య, జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య, సీనియర్ నాయకులు పొనగంటి రాజనర్సు, నక్క శంకర్, దాసరి రామస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల గౌరవ అధ్యక్షులుగా భూపల్లి మల్లేష్, ముఖ్య సలహాదారులుగా కొండ వెంకటేష్, ఆవునూరి నర్స య్య, తొగరి అశోక్, మండల అధ్యక్షులుగా అంబటి కనకయ్య, ప్రధాన కార్యదర్శి పొట్ల సతీష్, ఉపాధ్యక్షులుగా తొగరి నర్స య్య, గోష్కి లింగయ్య, చాట్ల రాయమల్లు, కోశాధికారిగా పొనగంటి రవి, గ్రామ అధ్యక్షునిగా పొనగంటి దీపక్, కార్యదర్శులుగా దాసరి రామచంద్రం, గోష్కి స్వామి, అగ్గిమల్ల నర్స య్య, కామెరా రాయమలు ్ల, గొడిశెల సంపత్, సయ్యద్ ఇమామ్, సాంస్కృత కార్యదర్శులుగా గంధం క్రిష్ణ, దాసరి రఘుపతి, దాసరి రాజేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా మట్ట రాజయ్య, కల్లెపల్లి నర్సి ంగం,పొనగంటి చంద్రయ్య, మాదాసు చిన్న లింగయ్య, దబ్బెట రాజలింగు, కాంపెల్లి తిరుపతి, జనగామ రమేష్, దుర్కి సతీష్, సొల్లు ఆనందం, కుర్ర కుమార్‌లు ఎన్నికయ్యారు. నూతన కమిటీ నియామకం పట్ల సభ్యులు హర్షం ప్రకటించారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథుల స్వామి కళ్యాణం

### -పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల దంపతులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి రంగ నాథుల స్వామి కళ్యాణం శుక్ర వారం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్స వంలో ఎమ్మెల్యే కల్వ కుంట్ల విద్యా సాగర్‌రావు- సరోజన దంపతులు పాల్గొనగా పురోహితులు వేద మంత్రోచ్చరణాల మధ్య గోదాదేవి రంగనాథుల స్వామి కళ్యాణంను డప్పు చప్పు ్వల మధ్య ఘనంగా జరిపారు. కాగా భక్తులు ఆధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు మహాజన్ నర్సి ంలు, మహాజన్ శివకుమార్, దొంతుల రాజ్‌కుమార్, మంచాల రవీంధర్, రాజేశ్వర్ గౌడ్, సుతారి అంజయ్య, హరి సత్యనారాయణ, లవ్‌కుమార్, విశ్వనాథ్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

## పండగకు సొంత ఊళ్ళకు వెళ్ళే ప్రజలు సమాచారం అందించాలి

### -మెట్‌పల్లి ఎస్సై శ్యామ్‌రాజ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సంక్రాంతి పండగ సందర్భంగా సొంత ఊళ్ళకు వెళ్ళే ప్రజలు నమ్మకస్థులైన ఇంటి పక్క వారికి గానీ, పోలీసులకు గానీ సమాచారం అందించాలని మెట్‌పల్లి ఎస్సై శ్యామ్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఎస్సై శ్యామ్‌రాజ్ మాట్లాడుతూ సమాచారం అందించిన వారి ఇంటి పరిసరాల్లో పోలీసులు నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తారాని తెలిపారు. ఇంట్లో ఎలాంటి నగదు గానీ, విలువైన బంగారు అభరణలు గానీ, విలువైన వస్తువులు గానీ ఉంచకుండా వెంట తీసుకెళ్ళాలని లేకపోతే బ్యాంక్ లాకర్లలో భద్ర పరుచుకోవాలని సూచించారు. ఇంటికి చిన్న సైజ్ తాళం వేయకుండా పెద్ద సైజు తాళాలు వేసుకోవాలని సూచించారు. తాళం వేసినట్లు కనబడకుండా పరదాలతో కవరు చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా అనుమానస్పదంగా సంచిరించినట్లు కనిపిస్తే 100కు డయల్ చేయాలని లేదా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

## అధునాతన సౌకర్యాలతో మెట్‌పల్లి అంబేద్కర్ మినిస్టేడియం అభివృద్ధి

### -అభివృద్ధి పనులకు రూ.50లక్షల నిధులు మంజూరు

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అధునాత సౌకర్యాలతో మెట్‌పల్లి అంబేద్కర్ మినిస్టేడియంను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ మినిస్టేడియం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శంఖు స్థాపన చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి రూ.50లక్షల నిధులు మంజూరయ్యాయని ఇట్టి నిధులతో స్టేడియంలో అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇవే గాక ఏమైనా పనులు మిగిలితే మరికొన్ని నిధులు కేటాయించి స్టేడియం పూర్థిస్థాయి పనులు చేపడుతామని క్రీడాకారులకు ఏ ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతామని తెలిపారు. నియోజకవర్గంలోనే మిని స్టేడియంకు మంచి గుర్తింపు వచ్చేలా స్టేడియంను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్‌చైర్మేన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఎంపిపి మారు సాయిరెడ్డి, కౌన్సి లర్ వరలక్ష్మి రాజారాం, మన్నె ఖాన్, కో ఆప్షన్ మార్గం గంగాధర్, బర ్ల సాయన్న, జావిద్, ఒజ్జెల శ్రీనివాస్, సంజీవ్, మురళి, బాబు, సుధాకర్‌గౌడ్, అధికారులు ఏఈ అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

### దళితులనూ మోసం చేస్తోంది-మూల్మురి శ్రీనివాస్

*రామగిరి, జనవరి13, ప్రభాతవార్త*

బీసీల సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీంతో బీసీలు వెనుకబడిపోతున్నారని, అదే విధంగా దళితులకు మూడె ఎకరాల భూమి అనిచెప్పి ఇప్పటికి ఇవ్వకుండా మోసం చేస్తోందని జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మూల్మురి శ్రీనివాస్ (బీజెపి నాయకులు) ఆరోపించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. బీసీ పథకాలు అమలు కావడంలేదని దీంతో బీసీలు వెనుకబడుతురన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.



అదే విధంగా బీసీ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభత్వం విఫలమైందన్నారు. అదే విధంగా బీసీలకు పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు అందకపోవడంతో పలువురు బీసీ విద్యా ర్థులు మధ్యలోనే చదువులను ఆపేస్తు న్నారని, దీంతో నిరుద్యోగుల సంఖ్య పెరుగు తోందన్నారు. ఇటూ దళితులకు మూడెఎకరాల భూమిని వారిని మోసంచేసిన ఘనత కూడా రాష్ట్రం ప్రభుత్వంకే దక్కింద న్నారు. అదే విధంగా దళిత బంధు పథకంకూడా ఒకేసారి దళితు లందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయ్యే రోజుల్లో బీజెపి అధికారంలోకి రవాడం ఖాయమని పేర్కొన్నారు. అధికారం లోకి వచ్చిన వేంటనే బీసిల అభివృద్ధికి లక్ష్యంగా, అదే విధంగా దళితుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మూల్మురి శ్రీనివాస్ (బీజెపి నాయకులు) పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజెపి నాయకులు యాట భూమేష్, తొట్ల రాజు, తీగల శ్రీధర్, కుంట చక్రి తదితరులున్నారు.

## నేడు శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణం

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని శ్రీలక్షి నారాయణ స్వామి దేవాయ లయంలో నెల రోజుల పాటు నిర్వహించిన భజన కార్యక్రమం శనివారం తో ముగియ నుండటంతో గోదాదేవి కళ్యాణం నిర్వహించనున్నట్లు నిర్వా హాకులు తెలిపారు. ఈ గోదా దేవి కళ్యాణం తిలకించటానికి పట్టణంలోని భక్తులు దేవాల యానికి రావాలని వారు కోరారు. ధనుర్మాసం పురస్కరించుకుని నెలరోజుల పాటు నిర్వహించిన భజన కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వార్డులకు చెందిన భక్తులు పాల్గొన్నారు. భజన కార్యక్రమం విజయవంతం చేసిన విధంగానే శ్రీ గోదాదేవి కళ్యాణంను భక్తులు అధిక సంఖ్యలో తిలకించాలని వారు కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు


*చొప్పదండి ప్రభాతవార్త:*



పట్టణంలోని 5వ వార్డులోని ఇందిరానగర్ కాలనీకి అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నిధులు మంజూరు చేశారని కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి తెలిపారు. ఈ మేరకు ఈ ప్రాంతంలో అంబేద్కర్ కమ్యూనిటి భవనం లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని శాసన సభ్యుని దృష్టికి తీసుకువెళ్లగా ఐదు లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మరో విడతగా మరో ఐదు లక్షలు మంజూరు చేస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్ సేవాదల్ టౌన్ అధ్యక్షునిగా షేక్ షకీల్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



కెసిఆర్ సేవాదల్ పెద్దపల్లి టౌన్ అధ్యక్షునిగా షేక్ షకీల్ నియమి తులయ్యారు. కెసిఆర్ సేవాదల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శాతల్లా కాంత య్యలు టౌన్ అధ క్షునిగా షేక్ షకీల్‌ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, జిల్లా నాయకులకు షకీల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జెట్టి సతీష్, ముత్తారం మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, నిఖిల్ తదితరులున్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబురాలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణంలో రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండేట్ శ్రీనివాస్ విద్యార్థులచే ముగ్గుల పోటిలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో కంటి వెలుగు ఉచిత శిబిరం

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో తెలంగాణ కంటి వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మండల స్పెషల్ ఆఫీసర్ వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ నరేందర్ అన్నారు. కొలిమికుంట గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిభిరం ఈనెల 18 న ప్రారంబించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అవగాహాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కంటి వెలుగు ఉచిత శిభిరాన్ని ప్రజలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి రోజు 300 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించబడుతుందని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలందరికి రోజుల వారిగా పరీక్షలు నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ అద్నాన్, డాక్టర్ అభిబ్బోద్దిన్, కమ్యూనిటి ఆఫీసర్ రవినాయక్, ఎంపిహెచ్ ఉమ మహేశ్వర్, సూపర్ వైజర్ బ్యూల, సెక్రటరి ప్రవళిక, ఎన్ఎం సుమలత, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, ఆకుల సురేష్, పంజాల బొందిగౌడ్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాలలో కాంగ్రేస్ గ్రామ శాఖ నూతన కమిటీ నియామకాలు

*మానకొండూర్,ప్రభాతవార్త :*

మండలంలోని మద్దికుంట కొండపల్కల, పన్నారం, లలితపూర్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీలను మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులుగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మర్రి ఓదెలు, సాయిరి దేవయ్య, గట్టు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## సైజింగ్ కార్మికుల కూలి పెంపు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలో సైజింగ్ కార్మికుల కూలి రేటు పెంచాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు కూలి రేటు ఒప్పదం చేసుకున్నట్లు ఏఐఎస్టియు(న్యూ) దశరథం తెలిపారు. శుక్రవారం సైజింగ్ యాజమానులతో కూలి రేటుపై చర్చలు జరిపి ఒప్పందం చేసుకొవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ కార్మికుల వేతనాలు 800 పెంచడం జరిగిందన్నారు. కూలి రేటు రెండు సంవత్సరాల వరకు అమలులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైజింగ్ యాజమానులు అధ్యక్షుడు గౌడ సురేష్, కార్యదర్శి గాజుల రవి, కార్మికుల అధ్యక్షుడు కిషోర్, రాము, సతీష్, కొమురయ్య, యూసుప్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మయావతి జన్మదిన వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*




సిరిసిల్ల పట్టణంలో బహుజ్ పార్టీ అద్వర్యంలో బిఎసి అధినేత మాయావతి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ అధ్వర్యంలో బైక్ ర్యాలిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మ్యాకల మునిందర్ హజరయ్యరు. ఈ సందర్భంగా మునిందర్ మాట్లాడుతూ మాయావతి హయంలో లక్షల ఎకరాల భూమిని భూమి లేని వారికి పంపిణి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో బిఎస్పి పార్టీ అధికారంలోకి వస్తై సబ్బండ వర్గలకు మేలు చేసే పథకాలు ఉంటాయిని అన్నారు. ఈ బైక్ ర్యాలీలో మహేందర్, లింగంపల్లి మధుకర్, నరేష్, అన్నల్దాస్ భాను, సురేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

### - మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి 30వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ఒకరిని మించి మరొకరు నియంతల పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. పెద్దపల్లిలో స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా కేవలం తన స్వలాభం చూసుకుంటున్నారని అన్నారు. 30వ వార్డుకు వచ్చిన నిధులను ఎమ్మెల్యే పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ ప్రజల ఇంటిలో సభ్యునిగా ఉండే తనను ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యుద్ మస్రత్, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, భూషణవేన సురేష్ గౌడ్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఈర్ల స్వరూప, బండారి సునీల్ గౌడ్, ఎండి.సర్వర్ తదితరులున్నారు.

# ఘనంగా రంగనాథ స్వామి కళ్యాణం

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని గీత మందిర్ ఆలయంలో ధనుర్మాస ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం రమణీయంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమారచార్యుల వేద మంత్రోచ్చరణల మధ్య సన్నాయి, మేళతాళాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు. పట్టణానికి చెందిన పలువురు జంటలు స్వామివారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాలతో సన్మానించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పురం వైకుంఠం, గర్రెపల్లి సతీష్, చిదురాల శ్రీనివాస్, యంసాని రాజశేఖర్, కొండయ్య, పత్తి జనార్ధన్ రెడ్డి, ఖమ్మంపాటి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో కంటి వెలుగు ప్రారంభానికి సన్నాహాలు

**- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 18న రామగుండం నగరంలోని 3, 9, 10, 14, 19, 20, 42వ డివిజన్లలో కంటి వెలుగు ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నట్లు మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఆయా డివిజన్లలో కంటి వెలుగు శిబిరం నిర్వహించే కేంద్రాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరాలలో వసతులతోపాటు కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సహాయక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఒక రోజు ముందే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి లోపాలు గుర్తించి వెంటనే సరిదిద్దాలని సూచించారు. కమీషనర్ బి.సుమన్ రావు మాట్లాడుతూ కంటి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డు తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని మెప్మా ఆర్పిలను కోరారు. ఈ నెల 18న ప్రారంభం కానున్న ఏడు డివిజన్లలో సిబ్బందికి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, నాయకులు నీల గణేష్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, రెవెన్యూ అధికారి రాజలింగు, సూపరింటెండెంట్ మనోహర్, శానిటరీ అధికారులు శ్యాం, సునీల్, నాగభూషణం, వైద్యాధికారి మాణిక్యేశ్వర్ రెడ్డి, ఆయా డివిజన్లకు చెందిన వైద్య సిబ్బంది, ఆర్పిలు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలున్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి రూ.3.50 కోట్ల నిధులు మంజూరు

**- ఎంపిపి మారు సాయిరెడ్డి**

**మెట్పల్లి రూరల్ - ప్రభాతవార్త:** మెట్పల్లి మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కృషితో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.3.50కోట్లు మంజూరు అయినట్లు ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎంపిపి మారు సాయిరెడ్డి మాట్లాడుతూ ఏఎస్ఆర్ తండాకు రూ.5లక్షలు, ఆత్మకూర్‌కు రూ.20లక్షలు, ఆత్మనగర్‌కు రూ.20లక్షలు, బండలింగాపూర్‌కు రూ.30లక్షలు, చింతలపేటకు రూ.10లక్షలు, చౌలమద్దికి రూ.15లక్షలు, జగ్గాసాగర్ కు రూ.20లక్షలు, కెసిఆర్ తండాకు రూ.5లక్షలు, కొండ్రికర్లకు రూ.20లక్షలు, కొనరావుపేటకు రూ.20లక్షలు, మేడిపల్లికి రూ.20లక్షలు, మెట్లచిట్టాపూర్‌కు రూ.15లక్షలు, పాటిమీది తండాకు రూ.5లక్షలు, పెద్దాపూర్‌కు రూ.15లక్షలు, రాజేశ్వర్‌రావుపేటకు రూ.10లక్షలు, రామలచ్చక్కపేటకు రూ.10లక్షలు, రామారావుపల్లెకు రూ.10లక్షలు, రంగరావుపేటకు రూ.10లక్షలు, సత్తక్కపల్లెకు రూ.10లక్షలు, వెల్లుల్లకు రూ.30లక్షలు, వెంపేటకు రూ.25లక్షలు, విట్టంపేటకు రూ.15లక్షల చొప్పున నిధులు మంజూరవ్వడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజగౌడ్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



# జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చిన ఎంపిటిసి స్వప్న



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో మాతా శిశు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఒడ్డెలింగాపూర్ ఎంపిటిసి స్వప్న పండంటి మగబిడ్డకు జన్మనివ్వగా శుక్రవారం వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధారణ ప్రసవం అయిందని,తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని,ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిస్తే రూ.12 వేలు,ఆడబిడ్డ అయితే రూ.13 వేలతో పాటు కెసిఆర్ కిట్ సైతం ఇస్తున్నారని,అమ్మఒడి వాహనంలో ఇంటివద్దకు రూపాయి ఖర్చు లేకుండా తల్లిబిడ్డను చేరవేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డా.శశికాంత్‌రెడ్డి, లచ్చనాయక్ తాండా సర్పంచ్ శ్రీలత,శ్రీనివాస్,నందు నాయక్,రాయికల్ మండల అధికార ప్రతినిధి హరీష్‌రావు,నాయకులు లక్ష్మీపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## సెస్ చైర్మన్ చిక్కాల రామారావును ఘనంగా సత్కరించిన ప్రజాప్రతినిధులు

**తంగళపల్లి,ప్రభాతవార్త:** తంగళపల్లి మండలంలోని మండేపల్లి, రాళ్లపేట గ్రామాలలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చిక్కాల రామారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ సెస్‌కు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. మంత్రి కెటిఆర్ సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సర్పంచులు గణప శివజ్యోతి, పర్శరాములు, ఎంపీటీసీ బుస్స స్వప్న, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విపత్తుల నుంచి తప్పించుకోవడం, ప్రమాదాలను అరికట్టడంపై ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అవగాహన



**గోదావరిఖని, ప్రభాతవార్త:** విపత్తుల నుంచి తప్పించుకోవడం, ప్రమాదాలను అరికట్టడంపై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) బృందం శుక్రవారం అవగాహన కల్పించింది. రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో కార్పొరేటర్ కాలువ స్వరూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ బృందం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఆకస్మికంగా వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఏ విధంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలో కాలనీ ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్యాస్ లీకేజీలు జరిగినప్పుడు మంటలను అరికట్టడం, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలల విద్యార్థులకు ప్రదర్శన రూపంలో వివరించారు. భవనాలు కూలిపోయే టప్పుడు బయట పడేందుకు చేపట్టే చర్యలపై వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కిరణ్, ఆర్ఐ భవాని ప్రసాద్, టెన్ బెటాలియన్ ఎన్‌డిఆర్ఎఫ్ విజయవాడ టీం కమాండర్ బిటన్ సింగ్, ఎస్ఐ వైవి రెడ్డి, ఎఎస్ఐ యాదవ్, జాతీయ విపత్తుల స్పందన దళం, కానిస్టేబుల్ వెంకటేష్, రవి, రాంపల్లి యాదవ్, డిపి నారాయణ, బిఆర్ఎస్ నేతలున్నారు.

# ఆడపిల్ల థీమ్‌గా కొత్త ముగ్గులు

**- ముగ్గులను రూపొందించిన డాక్టర్ కందేపి రాణిప్రసాద్**




**సిరిసిల్ల టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:** బాలికలు వృట్టడంలోనా... పెరగడంలోనూ... పనిచేసే చోటా... చదువుల్లోనూ సెకండరీ సిటిజన్స్‌గా గుర్తించబడుతున్నారనే అంశంపై ముగ్గుల ద్వారా డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ తెలిపారు. ఆడపిల్లలకు ముగ్గులకు అవినాబావ సంబంధం ఉంటుంది. ముగ్గులు వేయడం రాని ఆడపిల్లలు దాదాపు ఉండరని సరదాపడే కాలం పోయి ప్లాస్టిక్ స్టిక్కర్ ముగ్గులు అతికించే పరిస్థితి దాపురించింది. నగరాలలో కళ్లాపి చల్లి ముగ్గులే వాళ్లు ఎక్కడ కనిపించడం లేదు. ప్రముఖ బాల సాహితీవేత్త డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ ముగ్గుల్లో కొత్త కొత్త ప్రయోగాలు చేస్తుంటారు. ఇప్పటి వరకు సామాజిక సమస్యలు, మెడికల్ ముగ్గులు, సైన్స్ ముగ్గులు రూపొందించారు. తాజాగా బాలికలు పుట్టుటలో, పెరగడంలో, పని చేసేచోట, చదువుల్లోనూ సెకండరీ సిటిజన్స్‌గా గుర్తిస్తున్నారని వాటిని ముగ్గుల ద్వారా తెలియజేశారు. ఒక ఆడపిల్లను బతకనిస్తే పెరిగి పెద్దయి అమ్మ అవుతుందని ఒక ప్రాణిని సృష్టి స్తుందన్నారు. ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం దొరకాలంటే అందరికి తెలియాలని, సమస్యలను ముగ్గుల రూపంలో ప్రతి ఇంటి ముంగిట రూపొందించబడితే పరిష్కారాలు లభిస్తాయనే ఉద్దేశ్యంతో ఈ ముగ్గుల్ని రూపొందించినట్లు రాణి ప్రసాద్ తెలిపారు.



# జాతీయ కౌన్సిల్ సభ్యులకు ఘన సన్మానం

**వేములవాడ, ప్రభాతవార్త :** ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన రాచర్ల లక్ష్మీనారాయణ, సయ్యద్ లాయక్‌పాషాలకు శుక్రవారం ఘన సన్మానం లభించింది. స్థానిక ఇన్ కేబుల్ కార్యాలయంలో ఇన్‌కేబుల్ ఎండీ నర్సయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు రాచర్ల లక్ష్మీనారాయణ, లాయక్ పాషాలు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎనలేని సేవలందిస్తున్న అల్లం నారాయణ నేతృత్వంలోని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఇండియన్ జర్నలిస్టు యూనియన్‌తో అనుబంధం ఏర్పడిందన్నారు. ఇటీవల హైదరాబాద్ సమీపంలోని పటాన్ చెరువులో జరిగిన రాష్ట్ర మహాసభలు, జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యలపై పోరాటం, సంక్షేమ ఫలాలు అందేలా పలు నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఐజేయూ వ్యవస్థాపక సభ్యులు సురేష్ అకౌరీ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు వినోద్ కోహ్లీ, కలకత్తాకు చెందిన సీనియర్ పాత్రికేయులు సభా నాయక్‌ల నేతృత్వంలోని ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ జాతీయ స్థాయిలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడనుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అల ం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులకు కోటా ్లది రూపాయల సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అభినందించారు. భారతదేశానికి తలమానికంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను అందిస్తుందని గుర్తు



చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ సంయుక్తంగా జర్నలిస్టుల కోసం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా తమకు అవకాశం కల్పించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు లక్ష్మీనారాయణ, లాయక్ పాషాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సయ్యద్ తామెర్ పాషా, రేగుల రాంప్రసాద్, దుర్గం పర్శరాం, జిల్లా రమేష్, బూర్ల సందీప్, అబ్బగోని రవీందర్, బండి రజనీకాంత్, బండి శ్రీకాంత్, సంటి రాజేందర్, బండి హరీష్, శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు

# ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుకు పరిశీలన

**రామగిరి, జనవరి13, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరంను ఏర్పాటుకు ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి శుక్రవారం పరిశీలించారు. వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థలోని ఓసిపి1 వీస్తరణలో భాగంగా గతంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ (పబ్లిక్ హియరింగ్‌లో) వివిధ హామీల ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ఇచ్చారు. ఇందులో భాగంగా మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంను నిర్వహించడంకు గ్రామాల వారిగా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 22తేదీ రోజు ఆర్జీ3 జీయం టీవిరావుతో ప్రారంభించి నిర్వహించడంకు ఎస్ఓటూ జీయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈశిబిరంలో ప్రాభావిత గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా తొమ్మిది రకాల వివిధ పరీక్షలను నిర్వహించి నివారణకు తగిన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట రత్నాపూర్



సర్పంచ్ పల్లె ప్రతిమ, పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఎన్వీరాల్‌మెంట్ అధికారి ఏం.ఎ షఫీ, వైద్యాధికారి పద్మ, నాయకులు సురేష్, రవీందర్ రావు, కుమార్, శంకర్ తదితరులున్నారు.

# తడి పోడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారి




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార:** తడి పోడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారి చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 19వార్డులో ఆత్మ నిర్భర్ వార్డును ఎంపిక చేసి వాల్ పోస్టర్‌లను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తడి, పోడి చెత్తను వేరు చేసి కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోంటు ఇతరులకు అదర్శంగా నిలువలని అన్నారు. తమే కంపోస్ట్ ఎరువుగా మార్చుకోని వివిధ మొక్కలకు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలందరు, గృహ, వాణిజ్య సముదాయల నుండి వెలువడే చెత్తను పూర్తి స్థాయిలో తడి, పోడి, హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనంకు అందించాలని ఆన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్‌ను వాడకుడదని అన్నారు. మహిళ సంఘలు తయారు చేసే క్లాత్ బ్యాగ్‌లను వాడుకోవాలని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజలందరు పాటు కృషి చేయాలని అన్నారు. అన్ని రంగాలలో మహిలలు ముందుంటూ విజయన్ని సాధించి సమాజానికి మార్గదర్శకులుగా అవుతున్నారని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ నియమాలను వార్డులో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. 19వార్డు ఆత్మ నిర్భర్ వార్డుగా ఆదర్శవంతమైన వార్డు మార్చడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దార్నం ఆరుణ, లింగంపల్లి సత్యానారయణ, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సంప్రదయాలను కాపాడుకోవాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

**మంథని - ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేటి మహిళలు కాపాడుకునే విధంగా ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శు క్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు ఆధ ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాయలం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సి న భాద్యత అందరిపైన ఉందని అదేవిధంగా మహిళల్లోని కళానైపుణ్యత వెలికి తీయటానికి ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మహిళలు వేసిన ముగ్గులను న్యాయనిర్ణేతలుగా వ్యవహారించిన రేపాల ఉమదేవి, రాచర్ల తిరుమల ఎంపిక చేసిన ముగ్గుల్లో ప్రథమ బహుమతి ఊదరి శైలజ కు రూ.5వేలు, ద్వితీయ బహుమతి సుందిళ్ల సునిత కు రూ.3వేలు, తృతీయ బహుమతి అంజలికి రూ.1వెయ్యి రూపాయలను ఆయన అందించారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సొలేషన్ బహుమతులు అందించారు.



ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్,, మండల ఇంఛార్జీ తోట మధూకర్, ఓబిసి మోర్చా కార్యదర్శి బోయిని నారాయణ, సీనియర్ నాయకులు భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, యూత్ నాయకులు ఎడ్ల సాగర్, కాసర్ల సూర్య, పార్వతి విష్ణు, పుప్పాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

**- జడ్పీటీసీ మాచర్ల సౌజన్య**




**చొప్పదండి ప్రభాతవార్త:** సాంస్కృతి సంప్రదాయాలను నేటి విద్యార్థులు కాపాడుకోవాలని జడ్పీటీసీ, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా పరిషత్ జడ్పీ చైర్‌పర్సన్ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి పండగ సందర్భంగా రంగోళి పతంగుల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేసి వారు మాట్లాడారు. పాఠశాలల్లో ఇలాంటి పండగలకు సంబందించి పోటీలను ఏర్పాటు చేస్తే వారికి సాంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని విద్యార్థులు వాటిని అలవర్చుకుని బావితరాలకు అమలు చేస్తారని అన్నారు. ఈ పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాన్యాసకులు భరణి, సబితలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లులు పలువురిని ఆకర్షించినాయి.

## శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్ట్రక్టర్స్ నుంచి దరఖాస్తుల స్వీకరణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పోలీసు ఉద్యోగాల కోసం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది ఫిజికల్ టెస్ట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ వ్రాత పరీక్షలలో సంబంధిత సబ్జెక్ట్‌లలో శిక్షణ ఇచ్చేందుకు అర్హత ఇన్‌స్ట్రక్టర్స్ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన శారీరక దారుఢ్య శిక్షణలో 111 మందికి గాను 71 మంది అభ్యర్థులు మెయిన్ పరీక్షలకు అర్హత సాధించారని, వారికి మెయిన్స్ పరీక్షలకై ఆర్జీ 2 ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చే ఇన్‌స్ట్రక్టర్స్ ఈ నెల 16 లోపు జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు.

## న్యాయస్థాన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ చంద్రబాబు నాయుడు కాలనీలో గతంలో న్యాయ స్థాన భవనాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే చందర్ పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించి ఈ స్థలంలో రూ.26కోట్లతో 5 న్యాయస్థాన భవనాలతోపాటు ఐదుగురు న్యాయమూర్తుల నివాస గృహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్‌తోపాటు బాధ్యులు భూమయ్య, చెలికల పద్మజ, ఉమర్, విక్రంతోపాటు సీనియర్ న్యాయవాది పూర్మ శ్రీనివాస్ తదితరులున్నారు.

## మెయిన్స్ వ్రాత పరీక్షలకు ఉచిత శిక్షణ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పోలీసు ఉద్యోగాల కోసం మెయిన్స్ వ్రాత పరీక్షకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ తెలిపారు. ఆర్జీ 1 ఆధ్వర్యంలో 180 మంది అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్‌కు శిక్షణ ఇవ్వగా, అందులో 127 మంది క్వాలిఫై అయినట్లు తెలిపారు. వీరికి వ్రాత పరీక్షల కోసం శిక్షణ అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. శిక్షణ ఇచే ందుకు ఇన్‌స్ట్రక్టర్లు నుంచి కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన ఇన్‌స్ట్రక్టర్లు, కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న వారు స్థానిక జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ సేవా సమితి కార్యాలయంలో ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలని జిఎం తెలిపారు. మరిన్ని వివరాలకు 9494354806కు సంప్రదించాలని సూచించారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, అంబేద్కర్ సంఘానికి సంబంధించిన భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మాల, మాదిగ కులస్తులు పోలీసుల స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 246 సర్వే నెంబరుతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, గ్రామానికి చెందిన మాల, మాదిగలు కలిసి అంబేద్కర్ సంఘం నిర్మించుకోవడానికి ఇదివరకే భయానాగా కొంత డబ్బు ఇచ్చి, ఆ భూమిని కొనుగోలు చేయగా, గ్రామానికి చెందిన ఎస్.పర్శరాములు, తండ్రి మల్లయ్య, గొడిసెల దేవయ్య, తండ్రి.ఎల్లయ్య, సావనపల్లి బాలయ య్య, తండ్రి.దుర్గయ్య, గొడిసెల నాగరాజు, తండ్రి.ఎల్లయ్య, సావనపెల్లి నరసయ్య, తండ్రి.రాజయ్య, ఎడ్ల శ్రీనివాస్, తండ్రి.వెంకటి, సావనపెల్లి రాజు,



తండ్రి.మల్లయ్య అందరూ కలిసి, అంబేద్కర్ సంఘం నిర్మించుకోవడానికి బయానా ఇచ్చిన భూమి వద్దకు వచ్చి, పంచాయతీ అధికారి సహాయంతో ఇంటి నెంబరుతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, ఈ భూమి మాది అంటూ, అట్టి భూమికి హద్దులు పెట్టడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ భూమి విషయంపై మాట్లాడదామని భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించిన వారిని పిలిస్తే, గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి మమ్మల్ని ఇష్టం వచ్చినట్లు తిట్టి, నేను ఈ గ్రామానికి పెద్ద మనిషిని, నన్ను ఎవరూ ఏమి చేయలేరు, మీరు ఇష్టం వచ్చిన కాడ చెప్పుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్తులు మాట్లాడారు. గ్రామస్తులమైన మమ్మల్ని తిట్టే సమయంలో గ్రామానికి చెందిన సావనపెల్లి బాబు, తండ్రి.బుచ్చిరాజం, తాటిపెల్లి దేవయ్య, తండ్రి.మల్లయ్యలు సాక్షులు కూడా ఉన్నారని గ్రామస్తులు మాట్లాడారు. 246 సర్వే నెంబరుకు సంబంధించిన యజమాని దగ్గరికి వెళ్లి అడగా, నేను అట్టి భూమిని ఎవరికి అమ్మలేదని ఆ సర్వే నెంబరు గల యజమాని స్పష్టంగా చెప్పారని, 246/ఇ/2లో సర్వే నెంబరులో గల భూమి అంబేద్కర్ సంఘం నిర్మించుకోవడానికి ఇదివరకే భయానా ఇవ్వడం జరిగిందని మల్లాపూర్ గ్రామస్తులు తెలిపారు. కావున అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై, వారికి సహకరించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మల్లాపూర్ గ్రామస్తులు సంబంధిత అధికారులను, పోలీసులను వేడుకున్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల అందజేత

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో 91 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేఉద మధ్యతరగతి కుటుంబాలలో ప్రతి ఇంటికి ఆడపిల్ల పెళ్లి చేయడం కష్టమైన సమయంలో వారికి బాసటగా నిలవాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదిముబారక పథకాల రూపకల్పన చేసి ఇంటికి మేనమామ కట్నంగా అర్హులైన లబ్ధిదారులకు 1లక్షా 116లు అందిస్తున్నారని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు సారథ్యంలో వేములవాడ పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతుందని, తిప్పాపూర్‌లోని వందపడకల ఏరియా ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రికి ధీటుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు వేములవాడ పట్టణ ప్రజలే కాకుండా నియోజకవర్గ ప్రజలు ఎంతోమందికి ఈ ఆసుపత్రి ఉపయోగకరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మంజూరైన టియుఎఫ్ఐడిసి నిధులు 20 కోట్ల రూపాయలతో దాదాపు అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. రానున్న రోజులోల ప్రతి గడప గడపకు సీసీ



రోడ్లు నిర్మిస్తామన్నారు. చెక్కుల మంజూరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు కూడా కీలకమే

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో (టిఎల్పి) క్రికెట్ పోటీలను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రామలింగారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజుల పాటు క్రీడలు జరుగుతాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర సర్కార్ కృషిచేస్తుందన్నారు. అందుకోసమే గ్రామస్థాయిలో క్రీడా ప్రాంగణాలను ప్రారంభిస్తుందని తెలిపరు. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేట్లు యువత నైపుణ్యం పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని సూచించారు. క్రికెట్ పోటీలకు సన్నద్ధమవుతున్న క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడి అంతయ్య, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఉపసర ్పంచ్ పెద్దూరు తిరుపతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, టౌన్ ప్రెసిడెంట్ జగన్, వార్డు సభ్యుడు రెడ్డి పర్శరాములు, బిఆర్ఎస్ నాయకులు నులుగొండ శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, కోడ రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా తంగళిపల మండలంలోని కస్బేకట్కూర్, తాడూర్ గ్రామాల్లో వేణుగోపాలస్వామి ఆలయాల్లో గోదారంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, జడ్పీటీసీ భర్త పూర్మాని రామలింగారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు, సాన్నయి వాయిద్యాల మధ్య కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, మాట్ల మధు, రమేష్, శివజ్యోతి, ఆనందరావు, సురభి



సరిత, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ నాయకులు నాగేందర్‌రావు, వెంకట్రావు, రాజేశ్వర్‌రావు, రవీందర్, భాస్కర్, దూమాల శ్రీకాంత్, అంజయ్య, లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ చేతుల మీదుగా కరాటే బెల్టుల ప్రదానం

**వేములవాడ, ప్రభాతవార్త :**



ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి చేతుల మీదుగా కరాటే బెల్టులు, సర్టిఫికట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తమ ఆత్మ రక్షణకై కరాటే శిక్షణ నేర్చుకోవాలన్నారు. కరాటే కోచ్ అబ్దుల్ మన్నాన్ గత కొన్ని సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులను చేశారని అభినందించారు. కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధకళ అని ఈ విద్య నేర్చుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఎంతో దృఢత్వం అలవాటు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజిరెడ్డి, కౌన్సిలర్ బింగి మహేష్, సిరిగిరి చందు, జోగం శంకర్, మారం కుమార్, ఇప్పపూల అజయ్, నరాల శేఖర్, కొండ పావని నర్సయ్య, జడల లక్ష్మి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సుధాకర్‌రెడ్డి, కరాటే మాస్టర్లు నాంపల్లి విజయ్, సుద్దాల శ్రీనివాస్, అవధూత రజనీకాంత్, కూరగాయల శ్రీనివాస్, రాజశేఖర్, అనుగుల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**- ఉద్రిక్త వాతావరణం మధ్య పోస్టుమార్టం**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన జడ మల్లయ్య అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందగా ఉద్రిక్త వాతావరణం మధ్య పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. మల్లయ్య గుండెపోటుతో మృతిచెందగా మృతదేహానికి అంత్యక్రియలు చేస్తున్న క్రమంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకొని మల్లయ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు ఒప్పుకోకపోగా, మల్లయ్య తమ్ముని కుమారుడు రాజు తన పెదనాన్న మృతిపై ఎలాంటి అనుమానాలు లేవంటూ మృతదేహాన్ని ఎత్తుకొని వెళ్లడం చర్చనీయాంశమైంది. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు కుటుంబ సభ్యులకు సర్దిచెప్పడంతో ఎట్టకేలకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యుల మధ్య అంతక్రియలు జరిపారు. దీంతో వివాదం సద్దుమణిగింది. మృతునికి భార్య చంద్రవ్వ, నలుగురు కూతుళ్లు ఉన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



ఈ నెల 15న జరిగే బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదినం సందర్భంగా జరిపే కళ్యాణ్ దివాస్ ప్రచారం కోసం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తంగళపల్లి మండలంలో ద్విచక్ర వాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మ్యాకల మునీందర్, అధ్యక్షుడు వర్దవెల్లి స్వామిగౌడ్‌లు మాట్లాడుతూ మహనీయుల మార్గంలో అంబేద్కర్, కాన్షీరాంల కలలను సాకారం చేయడం కోసం తన జీవితాన్ని త్యాగపూరితంగా గడుపుతూ పేదలందరి రాజ్యాంగ ఫలాలను అందించేందుకు, బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు కృషిచేస్తున్న మహోన్నతమైన మహిళా నేత మయావతి అని అన్నారు. తన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని పేదల అందరికీ రక్షణ కల్పించేందుకు, రాష్ట్రంలో దోపిడీ పాలనను అంతమొందించి రాజ్యాంగబద్ధమైన పాలన కల్పించేందుకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఉన్నతమైన జీవితాన్ని వదులుకున్నారని వారి మార్గంలో బహుజన సమాజం రాజకీయంగా జాగృతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లింగంపల్లి మధుకర్, బొడ్డు మహేందర్, జిల్లా నాయకుడు బందెల దేవరాజు, శ్రీనివాస్‌రెడ్డి, వెంగళ అంజన్న, బివిఎఫ్ జిలా ్ల కన్వీనర్ సగ్గుపాటి నరేష్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు తాటిపల్లి అంజన్న, ప్రధాన కార్యదర్శి యారపు రాజబాబు, బివిఎఫ్ నియోజకవర్గం ఇంచార్జి కోలాపురం సురేష్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దోబుచులాడుతున్న పత్తి ధరలు

**-- గరిష్ట పత్తి ధర రూ. 8140**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈ సీజన్‌లో పత్తి ధరలు దోబుసులాడుతున్నాయి. గత పది రోజుల క్రితం తగ్గిన పత్తి ధరలతో పత్తి రైతులు దిగులు చెంది తలలు పట్టుకోగా మళ్లీ పెరిగిన ధరలతో పత్తి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సీజన్‌లో పత్తి ధరలు పెరిగినట్టే పెరిగి మళ్ళీ పతనమయ్యి మళ్ళీ ఈ వారం ధరలు పుంజుకుని కొద్దిపాటి తేడాలతో అటు ఇటుగా ధరలు నమోదు అవుతున్నాయి. సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు నమోదు అవుతున్నాయి. సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు ఆశాజనకంగా ఉండగా రైతులు ఆనంద పడ్డారు. కొద్దిపాటి తేడాతో పత్తి ధరలు కొన్నిరోజులు నిలకడగా కొనసాగాయి. కానీ పది రోజుల క్రితం పత్తి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. నిలకడ లేని పత్తి ధరలు రైతులను అయోమయానికి గురి చేస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం రూ. 9200 పలికిన పత్తి ధర పది, పదిహేను రోజుల క్రితం రూ. 7400కు పడిపోయింది. అంటే సుమారుగా రూ. 1800 ధర తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయని వ్యాపారులు అంటున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో శుక్రవారం గరిష్ట పత్తి ధర రూ. 8140 పలికింది. మార్కెట్ యార్డుకు 61 వాహనాలలో రైతులు 678 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్‌కు తీసుకురాగా గరిష్ట ధర రూ. 8140, మోడల్ ధర రూ. 8050, కనిష్ట ధర రూ. 7550 పలికింది. 10 మంది రైతులు 18 క్వింటాళ్ల గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకు వచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 7800, మోడల్ ధర రూ. 7700, కనిష్ట ధర రూ. 6500 చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర రూ. 8140, కనిష్ట ధర రూ. 6500 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు. శనివారం భోగి పండుగ ఆదివారం సంక్రాంతి పండుగ సోమవారం వ్యాపారుల కోరిక మేరకు కనుమ పండుగ సందర్భంగా వరుసగా మూడు రోజులు మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. రైతులు మళ్లీ మంగళవారం పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకురావాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**-- జమ్మికుంట మండల ఇంచార్జీ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**


జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ ఇంచార్జీ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. టిపిసిసి, అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ సూచన మేరకు జమ్మికుంట మండల ఇంచార్జీగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ను నియమించారు. దీనిలో భాగంగా గ్రామాల వారీగా కమీటిలను ఏర్పాటు చేశారు. మాచనపల్లి, బిజిగిరి షరీఫ్, పాపయ్యపల్లి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమీటీలను వేయడం జరిగింది. ఇందులో నూతనంగా నియామకం అయిన మాచనపల్లికి చెందిన వేల్పుల ప్రశాంత్‌ని గ్రామ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. బిజిగిరి షరీఫ్ గ్రామ అధ్యక్షుడిగా గోసేటి నాగభూషణం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన వజ్లాపల్లి సంతోష్‌ని నియమించారు. ఈ కార్యక్రమంలో మడుపు మోహనచారి, గూడెపు సారంగపాణి, పుల్లూరి సదానందం, పూదరి శివ కుమార్ గౌడ్, పొన్నం చంద్రమౌళి గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దాతల సహకారం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలం లోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాచనపల్లి గ్రామానికి చెందిన తాటికంటి అశోక్ రూ. 10,121, శనిగరపు కొమురయ్య రూ. 10,016 విరాళం అందజేసినట్లు మాచనపల్లి పోచమ్మ గుడి ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు మాట్లాడుతూ.... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి ఎంపిటిసి రామారావు, మాజీ సర్పంచులు రాయమల్లు, పర్లపల్లి రమేష్, బోజ్జం తిరుపతి రెడ్డి, పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో జీర్ణోదారణ అయిన తర్వాత నూతన ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళాలు అందజేయడానికి ముందుకు వస్తున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి రాము రూ. 11,116, మడిపల్లి గ్రామానికి చెందిన రామిడి సంజీవ రెడ్డి రూ.5వేలు, ఏబూసి శ్రీనివాస్ రూ. 1116, బొంతల సత్యనారాయణ (ఎస్ఐ)హిమ్మత్ నగర్ రూ. 10116, ఆకుల అశోక్ (బద్రి) రూ. 10001దాతలు విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణ కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి రవి, ఆకుల పోచాలు, పొనగంటి రాము, పొనగంటి శ్రీధర్, ముదాం తిరుపతి, స్వామి, ఆకుల సాయిలు, ముదం రవి, గుర్రపు రాజమల్లు సహకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## రహదారుల నిర్మాణంపై ఎమ్మెల్యే రసమయి సమీక్షా

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూరు - అన్నారం రహదారుల పనులపై గురువారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ రసమయి బాలకిషన్, ఎలక్ట్రిసిటి, రహదారులు, భవనముల శాఖ, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని రసమయి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, జడ్పిటిసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, మానకొండూరు సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంధత్వాన్ని రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభాతవార్త,గంగాధర..




తెలంగాణారాష్ట్రంలో ఉన్న ప్రజలందరికి కంటివెలుగు పరిక్షలు నిర్వహించి అంధత్వాన్ని రూపుమాపడమే తెలంగాణారాష్ర ప్రభుత్వం లక్ష్యం అని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం మాక్‌డ్రిల్‌ను పరిశీలించారు. ఈ నెల 18వ తేదీ నుండి కంటివెలుగు కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. 100రోజులుగా ఈకార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగి రమ్య మహిపాల్‌రావు, జెడ్‌పిటిసి సభ్యులు కొండగట్టు ఆలయకమిటి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ్య, మండలపరిషత్ ఉపాధ్యాక్షులు రాజగోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్, దూలం శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు బండి నుండి పడి వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి(35) జమ్మికుంట - ఉప్పల్ రైల్వే స్టేషన్‌ల మధ్య మడిపల్లి గ్రామానికి దగ్గరలో గల రైల్వే గేట్ సమీపంలో బహుశ ఏదో రైలు బండి నుండి పడుటవలన చనిపోయి ఉంటాడని బావిస్తున్నట్లు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. మృతుడు ఎరుపు రంగు టీ షర్ట్ క్రీమ్ కలర్ ప్యాంటు, బ్లూ కలర్ స్వేటర్ ధరించి ఉన్నడని నలుపు, తెలుపు రంగు తల వెంట్రుకలు, చామన రంగు ఛాయా, కోళ ముఖం, మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. శవాన్ని హుజురాబాద్ గవర్నమెంట్ హస్పటల్ మార్చురీ రూమ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి గుర్తింపు వివరాలు తెలిసినచో జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం కి ఫోన్ నెంబర్లు 9949304574, 9440700039 తెలుపాలని కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన నూనె సంపత్ కు 16వేల రూపాయలు, నాగం సారవ్వ కు 34వేలు రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అవ్వగా సింగిల్ విండో చైర్మన్ రాధాకిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఖమ్మం కృష్ణ లు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టే రాజయ్య, పడాల సంతోష్, పప్పు నర్సయ్య, వెంగళ ఎల్లేష్, మావురపు రాజేందర్, గుంటి సంపత్, మహ్మద్ సలవోద్దిన్, గోద శ్రీనివాస్, ఆకుల సదానందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.... ఆపద సమయంలో ఆదుకుని సిఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సిఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామ పెరక సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసిన పెరక సంఘం కార్యవర్గ సభ్యులు.ఈ సందర్భంగా నిధులు మంజూరుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లవ్వ,మల్లయ్య,ఉపసర్పంచ్ వినోద్,పెరిక సంఘం అధ్యక్షులు అంకతి నర్సయ్య,ఉపాధ్యాక్షులు లచ్చన్న,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో విస్తృతంగా అభివృద్ధి పనులు

**-ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణ ప్రజానికానికి అన్ని వసతులు కల్పించేలా విస్తృత అభివృద్ధి పనులను చేపట్టామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న వేళ పచ్చదనం ప్రాముఖ్యతను గుర్తెరిగి హరితహారం ద్వారా వేలాదిగా మొక్కలను పెంచుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని భక్తుపూర్‌లో 30లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన పార్కును శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి పార్కును ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆట పరికరాలను పరిశీలించారు. చిన్నారులతో కలిసి ముచ్చటించి వారితో సరదగా గడిపారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండారి సతీష్, మున్సిపల్ కమిషనర్ శైలజ, డీఈ తిరుపతి, అశోక్‌స్వామి, నాయకులు మొట్టు ప్రహ్లాద్, కాళ్ల విఠల్, కొండ గణేష్, ఇబ్రహీం, సునీల్ పాల్గొన్నారు.

## చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు తప్పవు

వాంకిడి,ప్రభాతవార్త :



ఎఫ్ఆర్ఓ అప్పల కొండ ఆదేశాల మేరకు వాంకిడి మండల కేంద్రంలో గాలి పటాలు విక్రయించే దుకాణాలను అటవీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేధిత చైనా మాంజాను అమ్మిన, నిల్వ చేసినా ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని అన్నారు. మాంజా వినియోగం వల్ల మనుషులకు, పక్షులకు హాని జరిగితే మూడు నుండి ఏడు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా ఉంటుందన్నారు. చైనా మాంజాకు బందులుగా సంద్రాయ కాటన్ దారాలను వాడాలని కోరారు. గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దాం అన్న నినాదంతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో అటవీశాఖ సిబ్బంది డిప్యూటి ఆర్ఓ సరోజరాణి, ఎఫ్ఎస్ఓలు లక్ష్మణ్, సత్యనారాయణ, భగవంత్‌రావు, అత్తారుద్దీనన, ఎఫ్‌బిఓలు సుమన్, శ్రీను, రజిత, ఉమారాణి పాల్గొన్నారు.

## ఆకుట్టుకున్న ముగ్గుల పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండగ ఉట్టి పడేలా సాంస్కృతి సంప్రదాయాలు తెలి యజేసేలా విద్యార్థినులు ముగ్గులు వేశారు. ఈ సంద ర్భంగా వేసిన ముగ్గులు పలువురిని ఆకుట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సాయిని రాజశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువులో ఫస్ట్...అన్నింటిలో బెస్ట్

**పద్మశాలి నగదు ప్రతిభా పురస్కారం అందుకున్న శశాంక్**

మంచిర్యాల, ప్రభాతవార్త:



పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో జిల్లా కేంద్రానికి చెందిన బాలల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి లషెట్టి శశాంక్ పద్మశాలి ప్రతిభా పురస్కారం జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, సంఘం జిల్లా నాయకులు పొన్న మల్లయ్య, అల్లి రాజేశ్వర్, అన్నం శ్రీనివాస్, ఈగ కనకయ్య, సత్యనారాయణ చేతుల మీదుగా అందుకొని పాఠశాలకు వన్నె తేవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి శ్రీనివాస్ దినసరి కూలీగా ఉన్న సాధారణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్న శశాంక్ చదువుతో పాటు పలు పాఠ్య కార్యక్రమాలలో పర్యావరణం, వ్యాసరచన, ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పాఠశాలలో ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన శశాంక్ చదువులో ఫస్ట్ అన్నింటిలో బెస్ట్‌గా రాణించడం పట్ల పాఠశాల హెచ్‌ఎం దుర్గయ్య ఉపాధ్యాయులు వేణుగోపాల్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్, వెంకటేశ్వర్లు, చిమ్మని శ్రీనివాస్, రాజయ్య, మహేష్, వర్మ, సునీతా దేవి, భాగ్యలక్ష్మి, రంగరాణి, నీల్‌కమల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. పట్టుదలతో చదివి తల్లి దండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తానని శశాంక్ తెలిపారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సిఐ జగదీష్

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



క్రీడలు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని ఆటలో గెలుపు ఓటమి అనేది సమానం అని తాండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ అన్నారు. శుక్రవారం రోజున కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో కన్నెపల్లి మండలం స్థాయిలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సీఐ జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ జగదీష్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడినవారు నిరుత్సాహ పడకుండా విజయం వైపుకు ముందుకు వెళ్లాలన్నారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడలన్నారు. వారం రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నట్లు ఇందులో గెలిచిన వారు ఫైనల్లో తమ ప్రతిభ కనబరుస్తూ ఆడాలని గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ టీమ్‌లను తాండూర్ సర్కిల్ పరిధిలో జరిగే టోర్నమెంట్‌కి పంపించడం జరుగుతుంది అని వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి ఎస్.ఐ సురేష్, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని పొచ్చెర గ్రామంలో అల్పుటి శ్రావణ్‌రెడ్డి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను ప్రారంభించడానికి శివాజీ యూత్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలవల్ల స్నేహభావం పెంపొందుతుందని, ఆరోగ్యంగా ఉంటామన్నారు. శ్రావణ్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ సంఘ్ కార్యకర్త అని ధర్మం కోసం పాటుపడ్డారని తనకు మంచి మిత్రుడని అన్నారు. చిన్న వయసులోనే దేశం కోసం ధర్మం కోసం శ్రమించాడని ఇటువంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో బలరాంతో పాటు గ్రామ సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ మనోజ్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు సుభాష్, సూర్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేష్, పెద్దలు రమేశ్‌రెడ్డి, గోవర్ధన్, రవికాంత్, శివాజీసేన సభ్యులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు స్వయం ఉపాధి పథకాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నార్నూర్, ఉట్నూర్ మండలాల్లోని గిరిజన గ్రామాలలో ఆయన విస్తృతంగా



పర్యటించారు. ముందుగా నార్నూర్ మండలంలోని మార్కాపూర్‌లో గిరిజన రైతులు ఆధ్వర్యంలో నడపబడుతున్న కోళ్ల ఫారంను పరిశీలించారు. మార్కెటింగ్, ఆదాయ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ శివారులోని చెక్ డ్యామ్ పరిశీలించారు. రైతులు లాభ సాటి పంటలు సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం జీఆర్ నగర్‌లో సీపీఎస్, ఎన్‌జీఓ ద్వారా సాగు చేస్తున్న మామిడి, ఉసిరి పంటలను పరిశీలించారు. అలాగే సంస్థ కార్యక్రమాల ద్వారా రైతు పొందిన లాభాలు గ్రామీణ ప్రాంతాలలో సంస్థ ద్వారా జరుగుతున్న కార్యకలాపాలను నిర్వాహకులను పీఓ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఏపీఓ పీవీటిజీ ఆత్రం భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

## బాలికను వేధించిన కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష

జన్నారం, ప్రభాతవార్త:

బాలికను వేధించిన కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష, 5వేల కూపాయాల జరిమాన విధించినట్లు ఎస్ఐ పోచం పెల్లి సతీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం సుధాకర్ ఓ బాలికను ప్రేమిస్తున్నాని మెసేజులు పెడుతూ, వేధించిన ఘటనలో కేసు నమోదు కాగా శుక్రవారం రోజున మంచిర్యాల జడ్జి మేరకు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

## నక్షత్ర ఏఆర్ ఇన్‌ఫ్రా హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా బోరు

మంచిర్యాల, ప్రభాతవార్త:

కేంద్రం సమీపంలోని గాంధారివనంలో గల గాంధారి ఖిల్లాలో ప్రజలకు సరైన నీటి వసతి లేకపోవటంతో వన భోజనాలకు వస్తున్న ప్రజలకు నీటి సమస్య ఉందని తెలిసి మంచిర్యాల పట్టణంలో గల ప్రముఖ నక్షత్ర ఏఆర్ ఇన్‌ఫ్రాహైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీ చైర్మన్లు అయినటువంటి కాంపాటి అనిల్, చిర్ర రాజులు వెంటనే స్పందించి బోర్‌వెల్ వేయించండం జరి గింది. ఈ కార్య క్రమంలో ఆలయ సిబ్బందితో పాటు నక్షత్ర ఏఆర్ చైర్మన్లు కాంపాటి అనిల్, చిర్ర రాజు, కంపెనీ డైరెక్టరన్స వెంకటేష్, రాజేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్. ఎం శ్రీనివాస్, సిజిఎం శ్రవణ్, వేణు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు మా వంతు సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వెల్లడించారు. ఇది తెలిసిన ఆలయ సిబ్బంది, గ్రామస్థులు వన భోజనాలకు వచ్చిన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎన్నో చేపడతామని చైర్మన్లు ఒక ప్రకటనలో తెలిపారు.



# కంటి సమస్యల నివారణ మార్గాలు, ఖర్చులేని నాణ్యమైన వైద్యం అందించడం కోసం కంటి వెలుగు

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త: రాష్ట్రంలో అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్న, ఎం చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్నవారికైనా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లుకుండా అందుబాటులో తీసుకురావడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ క్రమంలో కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీతో కలిసి వీడియో కన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారులు,నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరు పాల్గొనే విధంగా అందరికి ఆహ్వాన పత్రాలు అందించాలని, 18సం॥ల వయస్సు పైబడిన వారి వివరాలతో జాబితాలను గ్రామపంచాయితీలలో పంచాయితీరాజ్ ద్వారా, మున్సిపల్ వార్డులలో మున్సిపల్ కమీషనర్ల ద్వారా తయారు చేయించాలని తెలిపారు. ఆయా గ్రామపంచాయితీలు, వార్డులలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించే తేది, సమయం వివరాలతో ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రాన్ని అందించాలని తెలిపారు. ప్రతి శిబిరంలో ఒక టెంటు, 5టేబుళ్ళు, త్రాగునీరు, మూత్రశాలలు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని, ప్రతి రోజు ఉదయం తప్పనిసరిగా పరిసరాలను శుభ్రపర్చాలని, పర్యవేక్షణ కొరకు ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు కార్యక్రమంపై శిక్షణ అందించి, ఈ నెల 16వ తేదిన మాక్రాల్ చేయించాలని తెలిపారు. జిల్లాలో స్వీకరించు అన్ని కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని తగు సమయంలో సంసిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అందించిన బ్యానర్లను అన్ని ప్రధాన కూడళ్ళు, అంగడి బజార్లు, చౌకధరల దుకాణాలలో ప్రజలకు తెలిసే విధంగా ప్రద ర్శించాలని, ఇందు కొరకు గ్రామపంచాయితీ పరిధిలో పంచాయితీ కార్యదర్శి, పురపాలక సంఘాల పరిధిలో వార్డు అధికారుల సమన్వయంతో పనులు చేయాలని తెలిపారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డును వెంట తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలిన, ప్రజలకు పూర్తి స్థాయి అవఘాహన కల్పించడం కొరకు కంటి వెలుగు కార్యక్రమంపై 10 రకాల సామాగ్రిని అందించడం జరిగిందని తెలిపారు.



అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి మాట్లాడుతూ జిల్లాలో 40బృందాలతో 2 అదనపు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం అందించిన 10 రకాల ప్రచార సామాగ్రిని ఆయా ప్రథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికి తెలిసే విధంగా ప్రచారం నిర్వహించడం కొరకు 270 బ్యానర్లు, 2 లక్షల 66వేల 640 కరపత్రాలు, 2 లక్షల 66వేల 640 ఆహ్వాన పత్రాలు 3 లక్షల కంటి వెలుగు చేతి పుస్తకాలు, కంటి వెలు సంబంధిత వివరాలతో అధికారులకు 100 పుస్తకాలు, 2లక్షల పేషేంట్ ఫోల్డర్లు, 42 ఏ.ఆర్. మిషన్లు, 36 వేల 877 రీడింగ్ గ్లాసు, 45 కంటి పరీక్ష లెన్స్ బాక్సు, 40 కంటి వెలుగు కిట్లు పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 310 గ్రామపంచాయితీలు 174 వార్డులలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాహుల్, జిల్లిఆ వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా॥జి.సి సుబ్బారాయుడు, జిల్లా పంచాయితీ అధికారి, మంచిర్యాల, బెల్లంపల్లి, రాజన్న మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, నోడల్ అధికారి డా॥ఫయాజ్, కంటి వైద్య నిపుణులు డా॥సరిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త

## వార్త దినపత్రిక 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:



ఎక్కడ, ఏ సమయంలో, ఏం జరిగినా పూర్తి వివరాలను ప్రజలకు అందించడంలో వార్తాపత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మురుమూల గ్రామలకు సైతం అందించి, అర్హులైన వారికి అబ్ధి చేకూరేలా మీడియా ముందుంటుదని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో వార్త దిన పత్రిక 2023 క్యాలెండర్‌ను పత్రిక ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి, అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ ఫోటోగ్రాఫర్ మంత్రి సునీల్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో గోపతి సత్తయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్‌లు క్యాతం రాజేష్, మేకల భీమయ్య, మంచిర్యాల రిపోర్టర్ కోదూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

మంచిర్యాల, ప్రభాతవార్త:



మంచిర్యాల పట్టణంలోని కొమురం భీం సేవా సమితి ఆధ్వర్యంలో 2023వ సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు. ఈ కార్యక్రమంలో కొమురం భీం సేవా సమితి గౌరవ అధ్యక్షులు కారుకూరి చంద్రమౌళి, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, మాజీ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు సుధీర్, ఆవునూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## వార్త దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లా వార్త క్యాలెండర్‌ను శుక్రవారం రోజున డీసీపీ కార్యాలయంలో డీసీపీ అఖిల్ మహజన్, డీపీఆర్ఓ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్త ఉమ్మడి జిల్లా బ్యూరో గోపతి సత్తయ్య, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్‌లు క్యాతం రాజేష్, మేకల భీమయ్య, మంచిర్యాల రిపోర్టర్ కోదూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పేకాట, కోడి పందాలు ఆడితే చర్యలు తప్పవు

**-అనుమానిత కోడి పందెం రాయుళ్ల బైండోవర్ చేసిన నీల్వాయి పోలీసులు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం, పేకాట ఆడినా నిర్వహించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నీల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అనుమానిత కోడి పందాలు ఆడేవారిని పిలిపించి వారికి సీఐ విద్యాసాగర్, ఎస్ఐ నరేష్‌లు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని బైండోవర్ చేయడం జరిగింది. సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా ఉంటుందన్నారు. కోడిపందాలు, పేకాట నిషేధం. అనుమతులు లేవు అని సీఐ స్పష్టం చేసారు. ఎక్కడైనా ఆడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా కోడి పందాలు నిర్వహించిన అలాగే పేకాట ఆడిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి పేకాట కోడి పందాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సీఐ విజ్ఞప్తి చేశారు.



## సిఓఈ సెట్-2023కు దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సి (సిఓఈ)లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్ అడ్మిషన్స్ కై నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి సీఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. శుక్రవారం సీఓఈలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ గురుకులాల సంస్థ సీఓఈ సెట్-2023కి సందించిన నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. జనవరి 12 నుండి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 5వ తారీఖు (ఆదివారం) ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18 బాలుర సీఓఈలలో ఎంపీసీలో 800 సీట్లు, బైపీసీలో 800 సీట్లు, ఎంఈసీల 40 సీట్లు సీఈసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా బాలికలకు 21 సీఓఈల్లో ఎంపీసీలో 920సీట్లు, బైపీసీలో 920 సీట్లు, ఎంఈసీలో 120 సీట్లు, సీఈసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు

జన్నారం, ప్రభాతవార్త: ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపిపి మాదడి సరోజన రవీందర్, పోనకల్ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామంలో మల్లయ్య అనే రైతుకు సంబందించిన రెండు ఎకరాల పొలంలో ఎంపిపి, సర్పంచ్ ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాన్ని ఇచ్చే పంటలలో ఆయిల్ ఫామ్ తోటల ముందు ఉంటాయన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుకు రైతులు ముందుకు రావాలని వారు సూచించారు.

## పూలాజి బాబా ధ్యాన మందిరం అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

వాంకిడి,(ప్రభాతవార్త) :



వాంకిడి మండలంలోని ఖమాన గ్రామంలో గల పరమహం శ్రీ సద్గురు పూలాజీబాబ ధాన్య మందిరానికి ప్రహరిగోడ మంజూరు చేసి అభివృద్ధికి కృషిచేయాలని కోరుతూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కును గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఏ మతానికి సంబంధించిన పండుగలు వచ్చిన ప్రతీ మతానికి పండుగ కానుక బట్టలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివృద్ధికి కృషిచేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమాన ఎంపిటిసి హిప్రే ప్రవీణ్, మాజీ సర్పంచ్ ప్రకాష్, పూలాజి బాబా భక్తులు దోకె విలాస్, దోకె భీంరావు, ఆదే శంకర్, బాబురావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెంచికల్‌పేట్,(ప్రభాతవార్త) :



పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి గ్రామంలో కోనేరు యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక, ఉత్సాహాన్ని, శారీక దృఢత్వానికి, మంచి స్నేహాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌పేట్ తహసీల్దారన సరిత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుజాత, శ్రీనివాస్, సంజీవ్, దేవాజి, యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజన్న, బాబు, వెంకటచలం, బండన్న సత్తయ్య, ప్రకాష్; వెంకటేష్, విజయ్, కార్యక్రమం నిర్వాహకులు మోహిన్,శశి,సాయి, అంజి, వెకంటేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చైనా మాంజా వాడొద్దు

దహెగాం,(ప్రభాతవార్త) :

గ్రామాల్లో ఎక్కడైనా చైనా మాంజ వాడొద్దని డిప్యూటి ఆర్‌టీ శ్రీధరవారి అన్నారు. దహెగాం మండలంలో ఉన్న అన్ని దుకాణాలలో శుక్రవారం నాడు



తనిఖీ నిర్వహించారు. చైనా మంజాలు ఎవరు దుకాణదారులు విక్రయించరాదని చైనా మాంజాలు వాడొద్దని దాని వల్ల పక్షులకు, మనుషులకు ప్రాణహాని ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌ఓ సతీష్‌కుమార్, ఎఫ్‌బిఓలు మధూకర్, సద్దాం, సుధాకర్‌లు ఉన్నారు.

## సమిష్టి కృషితో కంటి వెలుగు 2వ విడతను జయప్రదం చేద్దాం

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :



ప్రజల కంటి సమస్యలను దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం ఈనెల 18వ తేదీన ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయితో కలిసి కంటి వైద్యులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్‌లు, ఇతర అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కోసం 26 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నిర్వహించే భవనాలను బృందాల సభ్యులు ముందుగానే పరిశీలించి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతీరోజు ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, కంటి పరీక్షల కోసం శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని, గ్రామాల్లో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఫ్లెక్సీలు, టామ్ టామ్, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలని, మండల ప్రత్యేక అధికారులు, జిలాన లస్థాయి అధికారులను ఒక్కొక్క బృందానికి నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్ నాయక్, సీతారాం, వైద్యాధికారులు, సూపర్‌వైజర్‌లు సంబంధితశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి మాలధారణ దీక్షల స్వీకరణ

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త) :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో గల శ్రీ ఉమామహేశ్వర మార్కండేయ దేవాలయంలో శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్ శ్రీ భక్త మార్కండేయ 11 రోజుల



మాలధారణ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పరికిపండ్ల కరుణాకర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ, ఉపాధ్యాక్షుడు పొట్లబత్తిని సదానందం, వంగరి రవికుమార్, పుట్ట దత్తాత్రి, గౌరవ సలహాదారుడు గాదె వెంకటి, గడదాసు శంకరయ్య,కయుక్త కార్యదర్శి దాసరి నారాయణ, ప్రచార కార్యదర్శులు కొక్కుల సుదర్శన్, ఎక్కలదేవి వెంకటరాములు, భేతి చంద్రమౌళి, సంఘ మార్గ దర్శకులు నల్ల తిరుపతి, పద్మశాలీ బంధువు మిత్రులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## శ్రీశ్రీపహ్యాండి పారికూపర్ లింగో కట్ ముట్టి పూజ కార్యక్రమ కరపత్రాల విడుదల

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :



తిర్యాణి మడలంలోని గడలపల్లి గ్రామంలో ఈనెల 21న శ్రీశ్రీ పహ్యాండి పారి కూపర్ లింగోకట్ ముట్టిపూజ కార్యక్రమ కరపత్రాలను ఎమ్మెల్యే నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి రావాలని వారు ఎమ్మెల్యే కోనేరు కోనప్పను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహాన కమిటీ అధ్యక్షుడు, గడలపల్లి సర్పంచ్ మడావి గుణవంతరావు, రాయిమెడి కుర్సెంగా మోతిరాం, మడావి నర్సింగరావు, అడా తాను, కుర్సెంగ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారి చేస్తే కఠిన చర్యలు

జైనూర్,(ప్రభాతవార్త) :



నిబంధనలకు విరుద్ధంగా నాటుసారా తయారు చేసి అక్రమంగా విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్‌శాఖ సిఐ మొహ్సిన్ అలీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాలేజిగూడాలో సోదాలు నిర్వహించారు. కాలనీకు చెందిన పవార్ ధాయబాయి. రాథోడ్ సునిల్‌ల ఇంట్లో5–5 లీటర్ల తయారు చేసిన నాటుసారా లభించగా ఆట్టి సారాను స్వాధీనం చేసుకుని పరికారాలను ధ్వంసం చేశారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ ఎస్‌ఐ నర్సింహ చారి, కానిస్టేబుల్‌లు ధర్మ ప్రకాష్, కమలాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :

గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. శక్రవారం జిల్లా



కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెబ్బెన మండలంలోని నారాయణపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కలిశారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అదే విధంగా అంబేద్కర్ విగ్రహానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో నారాయణపూర్ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాత్మికతతోనే మానసికోల్లాసం

-జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

జైనూర్,(ప్రభాతవార్త) :

అధ్యాత్మికతతోనే మానసికోల్లాసం కలుగు తుందని జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం జైనూర్ మండలంలోని జంగాం హనుమాన్‌ఘాట్‌లో ఉన్న హనుమాన్ ఆలయంలో ఉషెగాం సర్పంచ్ ఉయిక రమాకాంత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా జడ్పీ చైర్‌పర్సన్ పాల్గొని ఆలయంలో జంగులింగు భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. దీక్షలో ఉన్న భక్తులు కఠోర దీక్షలు చేపట్టి దైవారాధ్యానాలో ఉండటం ఎంతో మంచిదని, ప్రతీ ఒక్కరు అధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, వైస్ ఎంపీపీ చిల్లె కృష్ణ, ఎంపీడీఓ ప్రభుదయ, ఎంపిటిసి భగవంత్‌రావు,సర్పంచ్‌లు రమాకాంత్, శ్యామ్‌రావు, జంగులింగు, భక్తులు పాల్గొన్నారు.

# నిషేదిత మాదక ద్రవ్యాలు విక్రయాస్తే కఠిన చర్యలు

## -జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి

ప్రభాతవార్త:ఉమ్మడి జిల్లా బ్యూరో

జిల్లాలోని నిషేదిత మాదక ద్రవ్యాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి తెలపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేదిత మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కార్యచరణ రూపొందించాలని ఎవరైనా విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన దిశగా చేపట్టబోయే కార్యక్రమాలపై కార్యచరణ సిద్ధం చేసి ఈ నెల 16వ తేదీలోగా అందించాలని అధికారులను ఆదేశించారు. 18సం॥ల వయస్సులోపు గల పిల్లలు ఎవరు కూడా మాదక ద్ర్వ్యాలకు అలవాటు పడకుండా భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు మాదక ద్రవ్యాలల వినియోగం వలన కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిల్లలు వినియోగించకుండా చూడాలని తెలిపారు. వార్తాపత్రికలు, ఛానళ్ళు, స్రార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి



రీ-హ్యాబిటేషన్ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన, మార్పులను గమనించాలని, జూనియర్ కళాశాలల విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. జలిల్లాలోని విక్రయాలు జరగకుండా జిల్లాకు సరఫరా కాకుండా కట్టుదిట్టమైన నిఘా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో గంజయా సాగు చేసే వారికి రైతుబంధు నలిపివేయాలని జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో వైన్ షాపులు లేకుండా విద్యాశాఖ, ఆబ్కారీ, మద్యపాన నిషేద, రెవేన్యూ, సంక్షేమశ్శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని వయస్సు అర్హత లేని వారికి పొగాకు ఉత్పత్తులు, వైన్‌షాపులు, డ్రగ్స్ విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు భాగస్వాముల్యవ్వాలని మారుమూల గ్రామాల, పురపాలక సంఘాలలో ప్రలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్మూలన చర్యలలో ప్రతి శాఖ పాలు పంచుకోవాలని తెలిపారు. ఎవరైనా చిన్న పిల్లలకు మాదక ద్రవ్యాలు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, మంచిర్యాల సిఐ.నారాయణ నాయక్, అబ్కారీ శాఖ పర్యవేక్షకులు, సిడబ్ల్యుసి చైర్మన్ వహీద్, సభ్యులు అనిల్, డిసిపిఓ.ఆనంద్, విద్యాశాఖ అధికారి సర్దార్ అలీఖన్, డ్రగ్ ఇన్స్పెక్టర్, పోలీసు శాఖ అధికారులు, డిసిపియు సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భోగి సంబరాల సందడి షురూ...

## -గ్రామాల్లో సంప్రదాయ ఆటలు, ముగ్గుల పోటీలు

## -పల్లె బాటపట్టిన పట్టణ వాసులు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

పెద్ద పండగ రానే వచ్చింది... ముందుగా భోగభాగ్యాలు ప్రసాదించే భోగి వైభవానికి తెలుగు గుమ్మటాల పచ్చిని మామిడి తోరణాలతో సిద్ధమయ్యాయి. ఎర్రని భోగి మంటలకు



గూటికి చేరుకున్నారు.

### సంప్రదాయ క్రీడలతో యువత కోలాహలం...

సంక్రాంతి అంటే సంప్రదాయాలకు నెలవు. ఈ పండుగ సందర్భంగా నేటి డిజిటల్ యుగంలో కనుమరుగైన అనేక సంప్రదాయ క్రీడలు వెలుగలోకి వస్తుంటాయి. గాలిపటాలు, కర్రా బిల్లా, ఇతర క్రీడలతో యువకులు, ముగ్గుల పోటీలతో యువతలు గ్రామాల్లో కోలాహం చేస్తుంటారు. ఈ సంక్రాంతికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక





వాడలన్నీ వేదికలుగా మారాయి. ఉరుకుల పరుగుల జీవితాలకు తెరదించి కాసేపు ఆత్మీయుల నడుమ 'సంక్రాంతి' జరుపుకునేందుకు 'తెలుగు లోగిళ్లన్నీ' బంధువులు, ఆత్మీయుల రాకతో నిండుగా కళకళలాడుతున్నాయి.

ముంగిళ్లలో రంగు రంగుల రంగవల్లులు... వీనుల విందుగా హరిదాసుల సంకీర్తనలు... వీధి వీధినా గంగిరెద్దుల విన్యాసాలు... ఆకాశంలో పతంగుల రెపరెపలు... ఇంటింటాల చుట్టాలు... నోరూరించే పిండి వంటలతో పల్లెలన్నీ సంక్రాంతి సంబరాలకు ముస్తాబయ్యాయి. విద్య, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం స్వగ్రామాలను వదిలీ పట్టణాలు, నగరాలకు చేరిన వారంతా పల్లె

### కొత్త అల్లుళ్లక స్వాగతం...

అన్ని పండుగల్లోకి సంక్రాంతి పండుగ ప్రత్యేకం. ఈ పండుగకు కొత్త అల్లుళ్లను ఇంటికి పిలిచి అత్తమామలు మర్యాదలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో పండుగకు ఇంటికి వచ్చే కొత్త అల్లుళ్లకు ఆత్మీయ స్వాగతాలు పలకడానికి, వారికి మద్యాదలు చేయడానికి అత్తామామలు సిద్ధమయ్యారు. కూతురు అల్లుళ్లకు నూతన వస్త్రాలను అందజేయడంతో పాటు రుచికరమైన పిండి వంటలు వారికి రుచి చూపిస్తారు. ఇక వరుసకు బావా మరదళ్ల మధ్య జరిగే సరదా సంభాషణలు, ఆటపట్టింపులు చూడముచ్చటగా ఉంటాయి.

పోటీలను నిర్వహి స్తుంటారు. ముగ్గులు, క్రికెట్, కబడ్డీ, గాలి పటాలు పోటీలను గ్రామాల్లో నిర్వహిస్తుంటారు.

### మారిన పండుగ వాతావరణం..

సంక్రాంతి పండుగలో కాలంతో పాటు ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గతంలో పల్లెలో ఇంటింటా భోగి మంటలు వేసేవారు. పక్కింటి వారితో పోటీ పడి మరీ భోగి మంటలకు ఏర్పాట్లు చేసేవారు. ఇంటి ముందు రంగురంగుల రంగవల్లులు వేసి లోగిళ్లను ముచ్చటగా అలంకరించే వారు. హరిదాసులు పాటలు పాడుతూ ఇంటి ముంగిటకు వచ్చి బహుమానాలు స్వీకరించేవారు.

# నిర్మల్ వార్త

## గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

మంచిర్యాల, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గద్దరాగడి యందు గ్రీన్‌వుడ్ హైస్కూల్‌గో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిపారు. వేడుకలకు ఆంధ్రప్రదేశ్ భీమవరం శాఖ ప్రిన్సిపాల్ శ్రీమతి అనిత అతిథిగా హాజరయ్యారు. పిల్లలు సాంప్రదాయ దుస్తులలో ప్రధానంగా రైతు దుస్తులలో కార్యక్రమానికి హజరయ్యారు. పండుగ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్, అయూబ్, ఇద్దరు సమన్వయకర్త క్రాంతిలు బోగి మంటలను ఏర్పాటు చేశారు. చురుకుగా పాల్గొన్నారు. తదనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో గెలిచిన విద్యార్థులకి న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన 9వ వార్డు కౌన్సిలర్ తిరుపతి ఉమాదేవిలు బహుమతులు అందజేశారు.

## నరికివేతకు గురవుతున్న నీడనిచ్చే చెట్లు,,! రక్షించరూ...?

మల్యాల ప్రభాత వార్త:



చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదం ఎంతవరకు అమలవుతుందో ఈ చెట్టు గతిని చూస్తే ఇట్టే అర్ధమవుతుంది, మల్యాల మండల కేంద్ర నడిబొడ్డులో గల ఒర్రెగడ్డ బ్రిడ్జి పక్కనే గల టేకు, బాదం చెట్ల బాధలు అన్నీ ఇన్నీ కావు, ఈ చెట్లు ఆకులతో ఇగురుస్తూ దారి వెంట వెళ్ళే వారికి చూడ ముచ్చటగా వేసవిలోనీడను కల్పించే విధంగా ఉండగా... వీటిని మాత్రం ఎదగకుండా ఈ మధ్య ఎప్పటికప్పుడు చెట్టు కొమ్మలు, ఆకులు నరికివేతకు గురికావడం స్థానికులు విమర్శిస్తున్నారు, దీనివల్ల అందవికారంగా ఈ చెట్ల మొదళ్ళు దర్శనమిస్తున్నాయి, మానవులకు ఎంతో దోహదపడే ఈ చెట్లను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షం నీటి సంరక్షణపై విద్యార్థుల ప్రతిజ్ఞ

మల్యాల ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని శ్రీసాయి విద్యాలయానికి చెందిన ఆరవ తరగతికి చెందిన విద్యార్థులు సహజ సిద్దంగా కురిసే వర్షపు నీటిని కాపాడుకొని వాటి ద్వారా మొక్కలను పెంచి భూమిని కాపాడుకునే అంశంపై సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగురంగులతో సువ్ వాటర్ సేవ్ ట్రీస్ ఎర్త్ అనే నినాదంతో వేసిన చిత్రంతో ప్రతిజ్ఞ నిర్వహించారు, అంతే కాకుండా పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో శివకృష్ణ ప్రథమ బహుమతి, బొట్ల గాయత్రి ప్రత్యేక బహుమతిని గెలుచుకున్నారు, ఆయా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు, కార్యక్రమంలో సాయి శ్రీశ్రీనివాస విద్యాలయం కరస్పాండెంట్ విశ్వనాల దయానంద్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు పై డెమో నిర్వాహణ

- డెమో నిర్వాహణలో కలెక్టర్ ఆర్.వి కర్ణన్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై శుక్రవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... కంటి వెలుగు నిర్వహణ, పరీక్షలు, ఆపరేషన్ కు రిఫర్ చేయడం తదితర అంశాలపై వైద్య సిబ్బంది డెమో నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారి వివరాల నమోదు, అద్దాలు అవసరమైన వారికి రిజిస్ట్రేషన్ గురించి తెలియజేశారు. డెమో నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. కంటి వెలుగు విజయవంతం అయ్యేలా సంస్థగా పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యాన్ని చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం శిబిరాలు 100 రోజుల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## భగీరథ నిత్య లీకేజీతో
## రోడ్డు గుంతలు, తంటాలు పడుతున్న జనం



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలో బస్టాండుకు సమీపంలో శివాలయం పక్కన లంబాడిపల్లి గ్రామానికి వెళ్ళే క్రాసింగ్ వద్ద కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రోడ్డు గజి బిజిగా గుంతలు, నోరు తెరుచుకున్న నల్లా గేటువాల్స్, నిత్య భగీరథ లేకేజీ వెరసి వాహనదారులు, బాటసారులు నరకం చూస్తున్నారు. ప్రధాన రహదారి కావడం, అందులో ఇరుకు ప్రదేశం అవడంతో బాటు భగీరథ లీకేజీతో గుంతలు, పైకప్పులు లేని నల్లా గేట్‌వాల్స్ ఉండటంతో ప్రమాదం పొంచి ఉన్నదని అంటున్నారు. తక్షణమే భగీరథ అధికారులు, స్థానిక గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బంది దృష్టిసారించి సమస్య నుండి విముక్తి కలిగించాలని చిగురుమామిడి గ్రామ ప్రజలతో బాటు మండల ప్రజలు కోరుతున్నారు.

# కేజీబివి నాన్ టీచింగ్, వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది,కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేజీబివి బోధనేతర సిబ్బంది,కార్మిక సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ జి.రవికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవస్థాపక అధ్యక్షురాలు గొర్రె లస్మక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా కేజీబివిలో పనిచేస్తున్న బోధనేతర,కార్మికులకు రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సుప్రీంకోర్టు,హైకోర్టు తీర్పులకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు.కేజీబివిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ఏఎన్ఎంలా సమస్యలను పరిష్కరించాలని, వేతనాలను పెంచాలని,విధి నిర్వహణలో చనిపోయిన భోధనేతర, కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. త్వరలో ప్రగతిశీల కేజీబివి నాన్ టీచింగ్ అండ్ వర్కర్ అసోసియేషన్ (ఐఎఫ్‌టియు) అనుబంధంతో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబివి బోధనేతర,కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు గొర్రె లస్మక్క,గౌరవ సలహాదారు అక్షిత చౌదరి, అంజలి, కళావతి, స్వరూప, పుష్పలత, రాజవ్వ, సఫీయా, అనుమవ్వ, నవిత, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** న్యూస్ ఛానల్స్ ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా పనిచేసే ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న నాడే మీ వృత్తికి న్యాయం చేసిన వాళ్ళు అవుతారని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి విశ్వసించారు.శుక్రవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో అక్షర న్యూస్ ఛానల్ అధినేత మండలోజు ప్రసాద్ రూపొందించిన 2023 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ గుగులోతు రవి,సిటికేబుల్ అధినేత,సీనియర్ పాత్రికేయుడు టివి సూర్యంతో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,అక్షర ఛానల్ రిపోర్టర్ కంచర్ల గంగాచారి,అనంతుల కాంతారావు,పాడేటి మల్లేష్,తిరుపతి టాకూర్,మహేందర్ పాల్గొన్నారు.

# విఓపిఎ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** విశ్వ బ్రాహ్మణ ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ వి.సత్యనారాయణ చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు. మొట్టమొదటి సారిగా విశ్వ బ్రాహ్మణ ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోజు రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కొండపాక రామ్మూర్తి, నియోజక వర్గ అధ్యక్షులు బొజ్జ ప్రకాశం, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి నరేష్, నాయకులు కట్ట నరేంద్ర చారి, ఎర్రోజు వేణుగోపాల చారి, తంగళ్లపల్లి మధుసూదన చారి, నర్సింగోజు రవీందర్, రంగు సుధాకర్, చిట్టిమల్ల యాదగిరి, కట్టా అశోక్, కట్ట శివప్రసాద్, కాసర్ల క్రిష్ణమాచారి, కట్ట జితేందర్, కట్ట సుధీర్, అమలాపురపు శ్రీనివాస్, ఊట్ల అశోక్ కుమార్, వెలిసోజు శ్రీధర్, కనపర్తి అనిల్, బొల్లోజు సత్యనారాయణ, ఎర్రోజు మోహన చారి తదితరులున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన
# ట్రైనీ సహాయక కలెక్టర్



**వీణవంక, ప్రభాత వార్త:** అంధత్వం నివారణ కోసం ఈనెల 18 నుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని శిక్షణ జిల్లా సహాయ పాలనాధికారి లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. 100 రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి గ్రామంలో ప్రజలందరూ పాల్గొనేలా విస్తృత ప్రచారం చేసి అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఎంపిడివో కె. శ్రీనివాస్, ఎంపివో కె. ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వీణవంకలో దళిత బంధు యూనిట్‌లను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి...**

ఆ లాభాలను పొందే విధంగా దుకాణాలను రూపదిద్దుకునే విధంగా పనిచేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఎంపిడివో కె. శ్రీనివాస్, ఎంపివో కె. ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందిగా కంటి వెలుగు : జిల్లా వైద్యాధికారి జువేరియా



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేస్తున్నామని జిల్లా వైద్యాధికారి జువేరియా అన్నారు. ఈ మేరకు రెండవవిడతలో భాగంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఒ సాజిద, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, ఎంపిడిఒ స్వరూప, మెడికల్ ఆఫీసర్ రమాదేవి, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్, సిహెచ్ఒ ప్రసాద్, కౌన్సిలర్ మాదారి శ్రీనివాస్, జూనియర్ సహాయకులు అంజయ్య, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు, మున్సిపల్ సిబ్బంది కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలకు దూరంగా గాలి పటాలు ఎగరవేయాలి

- జిల్లా విద్యుత్ ఎస్ఇ సత్యనారాయణ

**మల్యాల ప్రభాత వార్త:** భోగి, సంక్రాంతి పండుగల పురస్కరించుకొని గాలి పటలు ఎగరవేసేవారు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంటన ఇంజనీర్ జి. సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు, ముఖ్యంగా పండగ సెలవులకు వచ్చిన పిల్లలు గాలి పటలు ఎగరే సమయంలో పెద్దలు దగ్గర ఉండి విద్యుత్ తీగలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా పతంగులతో సంబరాలు జరుపుకోవాలని అజాగ్రత వహిస్తే విద్యుత్ తీగలకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లైన్లకు గాలి పటలు చుట్టుకుని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు ఖచ్చితంగా జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు, గాలి పటలు వల్ల విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సంక్రాతి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్ఇ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.